

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 03, జూలై 2025 | 16 పేజీలు


ఔట్సోర్సింగ్ కండక్టర్ ఉద్యోగాల దళారుల దందాపై

# మొదలైన విజిలెన్స్ విచారణ

వార్త కథనానికి స్పందన

విచారణ అధికారిగా ఆర్టీసీ కరీంనగర్ జోన్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ రవీందర్

వార్త ఎఫెక్ట్

16వ పేజీలో...

అతిథి అధ్యాపకుల నియామకం

# ఇష్టారాజ్యం



- తప్పుల తడకగా మారిన అతిథి అధ్యాపకుల నియామకాలు...
- రక రక అనుమానాల మధ్య నియమాకాలు
- నియామకాలు చెల్లవని ఆరోపణలు..
- పాత అధ్యాపకుల ఆవేదన


2 లో..

*హనుమకొండ బ్యూరో ప్రభాతవార్త*

హనుమకొండ డైట్, బి. ఈడీ అతిథి అధ్యాపకుల నియామకాల్లో పారదర్శ కంగా జరగలేదనే విమర్శలు వెల్లువిరుస్తున్నాయి. గతములో బి. ఎడ్. కళాశా లలో అనుభవమున్న అధ్యాపకులు ఎన్నిక కావద్దనే దురుద్దేశ్యంతో నియామ కాలు జరిగాయని విమర్శలు ఉన్నాయి.ఇష్టం లేకున్నా ప్రయివేట్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు మరీ ఫోన్ లు చేసి పిలిపించి నియమించడం జరిగిందని వాపోతున్నారు.దరఖాస్తులు 140 కు పైగా వచ్చాయి. తీరా ఇంట ర్వ్యూ జరిగే సమయానికి సాంఘీక శాస్త్రానికి ఇద్దరే అధ్యాపకులు హాజరు కావడం ఏమిటి అని విమర్శలు ఉన్నాయి.

MURDER వెనుక

# మర్డర్



ఆరు నెలల్లో 18 హత్యలు... 36 హత్య యత్నాలు

వివాహేత సంబంధాలు...
ఆర్థిక లావాదేవులే కారణాలు...
వరుస హత్యలతో నగరవాసులు భయబ్రాంతులకు గురవుతున్నారు

2 లో..

హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త : వరంగల్ మహా నగరంలో వరుస హత్యలతో నగరవాసులు భయబ్రాంతులకు గురవుతున్నారు. తెల్లారితే ఈ హత్య చూడాలి అని భయం గుప్పెట్లో ఉన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత ఆరు నెలలుగా 18 హత్యలు 36 హత్యయత్నాలు జరిగాయి.

బస్టాండ్ ప్రాంగణం

# బాగుపడేదెన్నడు



- చినుకు పడితే చిత్తడిగా మారుతున్న తీరు
- ఎంపి హామీ ఇచ్చినా మోక్షం లేని సిసి పనులు
- బురద లేకుండా చేయాలంటున్న ప్రయాణీకులు

16వ పేజీలో...

గూడూరు, ప్రభాతవార్త : స్వయంగా ఎంపి పరిశీలించినా, మంత్రి సూచనల మేరకు ఆయనకు ప్రతిపాదనలు సమర్పించినా గూడూరు బస్టాండ్ ప్రాంగణం మాత్రం బాగుపడే యోగా నికి నోచుకోవడం లేదు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా నిరాదరణకు గురైన ఈ బస్టాండ్ ఎట్టకేలకు రెండేళ్ల క్రితం పునరు ద్ధరణకు నోచుకుంది.

# నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత అవసరం

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**-రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో**

**తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:






నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత అవసరమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ జ్యూలై నెలలో వరంగల్‌లో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసు వృత్తిలో మరింత నైపుణ్యం, సామర్థం, ప్రతిభ పెంపొందించుకునేందుకు పోలీసు డ్యూటీ మీట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కాళేశ్వరం జోన్ పరిధిలోని అధికారులకు, సిబ్బందికి సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్‌లి లో ఫారెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్‌లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ యాంటి సబాటేజ్ చెక్‌లి ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్‌లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్‌లి ఈవెంట్‌లో ట్రాకింగ్, ఎక్స్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్, పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెలలో వరంగల్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్ ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, సిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్‌ఐలు దామోదర్, వామనమూర్తి, మల్లేశం, శ్రీనివాస్‌లు, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి చేయూత

**కలెక్టర్ పమేలా సత్పతి**

**బాలబాలికలతో ఆత్మీయ సమ్మేళనం**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఏడుగురు బాల బాలికలకు పిఎం కేర్ ద్వారా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్థిక సాయం అందజేస్తోంది. 18 సంవత్సరాల వయసు నిండేసరికి 10 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమవుతాయి. జిల్లాలో కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన ఏడుగురు పిల్లలలో నలుగురికి 18 సంవత్సరాల నిండినందున వారితో కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనాథ బాలబాలికతో మాట్లాడి వారి విద్య, జీవన విధానం తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకరిస్తున్నామన్నారు. కష్టపడి చదివి జీవితంలో నిలదొక్కుకోవాలని, పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. చెడు ఆలోచనలు చేయవద్దని, మంచి మార్గాల్లో పయనించాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లల సమస్యలను అడిగి తెలుసుకొని ఏం చదువుకోవాలన్నా ప్రభుత్వ సంస్థల్లో అడ్మిషన్లు ఇప్పిస్తామని సూచించారు. పిల్లలకు వారసత్వంగా వచ్చే ఆస్తులను వారికి సంక్రమించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పీఎం కేర్ ద్వారా జమ చేసిన సొమ్మును విద్యా అవసరాలకు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకు పాస్ బుక్, ఆరోగ్య కార్డులు అందజేశారు.ఈ పిల్లల్లో ఒకరు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతుండగా మరో విద్యార్థినికి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ డిడబ్ల్యూఓ సబిత,సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి ్మ,డిసిపిఓ పర్వీన్,పిఓలు తిరుపతి, శాంత,ఎల్సిపిఓ రాజు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామపంచాయతీ ఆకస్మిక తనిఖీ
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

చొప్పదండి ప్రభాతవార్త,

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు ఈ మేరకు మండల పరిధిలోని గుమ్మలాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేపట్టి గుమ్లాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గ్రామపంచాయతీ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న వసతులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు గ్రామపంచాయతీ ని సందర్శించి గ్రామ విషయాలను తెలుసుకున్నారు అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు ఇండ్ల నిర్మాణంలో అవకతవకలు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు అక్రమాలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఇందిరమ్మండ్ల నిర్మాణంలో మరింత వేగం పెంచాలని సూచించారు లబ్ధిదారులకు అనుకూలంగా ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు ఇందిరమ్మ లబ్ధిదారులంతా నిరుపేదలని వారికి గూడు ఏర్పడినంత వరకు అధికారులు సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు నయాబు తహసిల్దార్ వి శ్రీనివాస్ ఎంపీ ఓ రాజగోపాల్ గృహ నిర్మాణ శాఖ ఏఈ సుప్రియ వైద్యులు డాక్టర్ వెంకటరమణ డాక్టర్ సాజిద పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు



## ఇష్టా రాజ్యాంగ అతిథి అధ్యాపకుల నియామకం..

**తప్పుల తడకగా మారిన అతిథి అధ్యాపకుల నియామకాలు...**

**రక రక అనుమానలా మధ్య నియమాకాలు.**

**నియామకాలు చెల్లవని ఆరోపణనులు..**

**పాత అధ్యా పకుల ఆవేదన..**

హనుమకొండ బ్యూరో. జూలై 2. ప్రభాతవార్త.

హనుమకొండ డైట్, బి. ఈడీ అతిథి అధ్యాపకుల నియామకాల్లో పారదర్శకంగా జరగలేదనే విమర్శలు వెల్లువిరుస్తున్నాయి. గతములో బి. ఎడ్. కళాశాలలో అనుభవమున్న అధ్యాపకులు ఎన్నిక కావద్దనే దురుద్దేశ్యంతో నియామకాలు జరిగాయని విమర్శలు ఉన్నాయి.ఇష్టం లేకున్నా ప్రయివేట్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు మరీ ఫోన్ లు చేసి పిలిపించి నియమించడం జరిగిందని వాపోతున్నారు.దరఖాస్తులు 140 కు పైగా వచ్చాయి. తీరా ఇంటర్వ్యూ జరిగే సమయానికి సాంఘీక శాస్త్రానికి ఇద్దరే అధ్యాపకులు హాజరు కావడం ఏమిటి అని విమర్శలు ఉన్నాయి.పిలాసఫీకి ఒక్క రే హాజరు కావడం ఏమిటి? ఇందులో కూడా బి. ఎడ్. కళాశాలలో అనుభవమున్న నాగరాజు అనే అధ్యాపకున్ని పక్కన బెట్టి డైట్ కళాశాలకు పంపడమేమిటి? ఒక వేళ సరిపోయే అధ్యాపకులు రాకుంటే మరోసారి నోటిఫికేషన్ ఇవ్వాలని అని అంటున్నారు. నిబంధనలు ఉన్నా గతములో బి. ఎడ్. కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేసిన ఎం. అరుణాచారిని తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి? నియామక కమిటీ లో చైర్ పర్సన్ గా డీ ఈ ఓ గా ఉన్న, ఇంటర్వ్యూ సమయములో రాకపోవడం చేత ఇంచార్జి ప్రిన్సిపాల్ అబ్దుల్ హై ఇష్టా రీతిగా వ్యవహరించాడని, తనకు దగ్గరివాళ్లను, అశ్రుత పక్షపాతంతో, బంధు ప్రీతితో, నియమించారని అంటున్నారు.నియమాకాలన్నీ పారదర్శకంగా జరుగలేదని అనుకుంటున్నారు. చాలా సబ్జెక్టులల్లో మెరిట్ లిస్టులో 5వ నెంబర్ ఉన్న అభ్యర్థి ఎలా ఎంపిక అవుతాడో కూడా ఎవ్వరికి అంతుచిక్కని విషయం అని అంటున్నారు.దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని అభ్యర్థులు కోరుతున్నారు.బి.ఎడ్. కళాశాలలో నిర్వాహించాల్సిన ఇంటర్వ్యూలు డైట్ కళాశాలలో నిర్వహించడేమిటి ?బి. ఎడ్ విద్యార్థులు లేకుండానే డైట్ విద్యార్థులతో డెమోలు ఇప్పించడం ఏమిటి?గతములో అబ్దుల్ హై కి రెండుసార్లు సస్పెండ్ అయిన చరిత్ర ఉంది. అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అభ్యర్థులు కోరుతున్నారు. సెలెక్ట్ అయిన అధ్యాపకులు నూతన పోకడలతో ఒక భాగంగా ఉన్న ఆధునిక టెక్నాలజీని ఎవరూ ఉపయోగించలేదు అని రకరక అనుమానలకు తావిస్తుంది. ఉద్యోగ నియామకాలు చెల్లవని పాత గెస్ట్ ఉద్యోగ బృందం అంటున్నారు.

# మర్డర్ వెనుక మర్డర్....

**ఆరు నెలల్లో 18 హత్యలు... 36 హత్యయత్నాలు....**

**వివాహేత సంబంధాలు... ఆర్థిక లావాదేవులే కారణాలు...**

**వరుస హత్యలతో నగరవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.**

హనుమకొండ బ్యూరో. జూలై 2. ప్రభాత వార్త.

వరంగల్ మహానగరంలో వరుస హత్యలతో నగరవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. తెల్లారితే ఈ హత్య చూడాలి అని భయం గుప్పెట్లో ఉన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత ఆరు నెలలుగా 18 హత్యలు 36 హత్యయత్నాలు జరిగాయి. దీంతో నగరవాసులు బిక్కు బిక్కు మంటూ ఏ వార్త ఇటువంటి వస్తుందో అని భయపడుతున్నారు. ఒకవైపు బండ రాయలతో తల పగలగొట్టి చంపడం, మరోపక్క కత్తులతో పొడిచి పాషవికంగా,అతి క్రూరంగా, కిరాతకంగా హత్యలు నగరంలో గావింపబడుతున్నాయి. చిన్న చిన్న కారణాలు హత్యలకు దారితీస్తున్నాయి. జూలై 11న కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో పెగడపల్లి లో తనకు రావలసిన భూమి రావట్లేదని ఒక మహిళను గుడ్డలతో నరికి హత్య చేశారు. జూన్ 7న గీసుకొనే పోల్చిన పరిధిలో స్తంభంపల్లి గ్రామం జల్సాలకు అలవాటు పడి బంగారం డబ్బుల కోసం సొంత అత్తను హత్య చేయడం జరిగింది. హనుమకొండ పోలీసుల పరిధిలో ఏప్రిల్ 18న కారు రోడ్డు మీద ఆపి డాక్టర్ను హత్య చేయడం జరిగింది. ఏప్రిల్ 18న, ఏప్రిల్ 12న, జనవరి 22న ఇలా వరుస హత్యలతో మర్డర్ వెనుక మర్డర్ జరుగుతున్నది. పోలీసు నిఘాలోపమేనా గత ఆరు నెలలుగా నగరం చుట్టుపక్కల నగరం నడిబొడ్డున వరుస హత్యలతో ప్రజలు భయభ్రాంతులకు గురైనాడు. ఇది కేవలం పోలీస్ నిఘా వ్యవస్థ లోపమా అని చర్చ జరుగుతున్నది. గతంలో పోలీస్ వ్యవస్థ రాత్రి వేళలో రైట్స్ జరిగేవి. ఇప్పుడు కాస్త రైడ్స్ జరగబోవడమే కారణమని చర్చ నడుస్తున్నది. బ్లూ కోర్టు డ్రెస్ వేసుకొని పోలీస్ వ్యవస్థ ఉండేది. అనుమానం వచ్చిన వాహనదారుల వద్ద కానీ, వేరే ఇతర ప్రాంతాలలో అట్టి పోలీసులు మాట్లాడి సమాచారం తీసుకునేవారు. నగరంలో పోలీసు గట్టి బద్దలు లేకపడమే ఈ వరుస హత్యలు కారణమని నగర వాసులు చర్చించుకుంటున్నారు.

# పాకాల తైబందికి సాగునీరు విడుదల

**-రైతులు నీటి వృదాను అరికట్టాలి**

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*ఖానాపురం, జూలై 2, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోనే ధాన్యాగారంగా పేరుగాంచిన పాఖాల సరస్సు తైబందికి బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాఖాల తైబందికి నీటి విడుదలను చేశారు. మొదటగా కట్టమైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తూము గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజల అభీష్టం మేరకే తూములు తెరవడం జరిగిందని వేసవికాలంలో పంటలు ముందుగ వేసుకునే ప్రణాళిక కోసమే ఇంత తొందరలో తూములు ఎత్తడం జరిగిందని అన్నారు. రైతులందరు నీటి వృదాను అరికట్టాలని కోరారు. వానాకాలం పంటలు చేతికి వచ్చే సమయం ఆలస్యం కావడంతో రబిలో పంటలు చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరిత్యాలకు గురికావడం జరుగుతుందని తద్వారానే కాల్వల నీటి విడుదల కార్యక్రమంను చేపట్టామన్నారు. రైతులందరు నాణ్యమైన విత్తనాలను పెట్టుకోవాలని కల్తీ విత్తనాలతో మోసపోవద్దని కోరారు. కాల్వలో పేరుకుపోయిన చెత్తచెదారంను తొలగించి చివరి ఆయకట్టు వరకు నీరందేలా చేస్తామని అన్నారు. రైతులు కూడా అధికారులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.అల్దాస్ జానయ్య, కేయు ప్రొఫేసర్ వెంకటనారాయణ, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీను, ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, ఇరిగేషన్ ఈఈ సుదర్శన్, డీఈ రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముస్తఫా, సాగర్, బొబ్బపని, వేములపల్లి వెంకటప్రసాద్, ఎల్లగౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.






## వివాహిత ఆత్మహత్య కేసులో ఆరుగురి రిమాండ్

*మహాముత్తారం, జూలై 2, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన వివాహిత వావిళ్ళ గుజరిత అలియాస్ లత గత నెల 30న భర్త, అత్తింటి వారి వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆమె ఆత్మహత్యకు కారణమైన ఆరుగురిని బుధవారం అరెస్టు చేసినట్లు మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. మృతురాలి భర్త ఎడ్ల శివ అలియాస్ శివాజీ, అతని కుటుంబ సభ్యులు చిరంజీవి, శ్రీలత, కాగిత వసంత, దశరథం, నక్క దేవేందర్ లను భూపాలపల్లి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. న్యాయమూర్తి వారికి 14రోజుల రిమాండ్ విధించగా కరీంనగర్ కేంద్ర కారాగారానికి తరలించారు.

## నూతన రహదారులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*నెక్కొండ, జూలై 2, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాలకు రోడ్డు రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుదవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. నెక్కొండ నుండి సంగెం రోడ్డు, చంద్రుగొండ క్రాస్ నుండి గొల్లపల్లి వరకు రోడ్డు పనులు విస్తరణ పూర్తయ్యాయి. జల్లి నుండి లింగగిరి రోడ్డు విస్తరణ పనులు పూర్తియ్యాయి. జల్లి నుండి లింగగిరి రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యాయి. నెక్కొండ మండల కేంద్రం నుండి ఆర్అండ్‌బి బైపాస్ రోడ్డు నుండి సాయిరెడ్డిపల్లి వయా పత్తిపాక వరకు 4 కోట్ల 30లక్షల వ్యయంతో నిర్మించనున్నట్ల బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం, సూరిపల్లి నుండి చిన్నకొర్పోలు వరకు రెండు కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పునరుద్దరణ పనుల శంకుస్థాపన కార్యక్రం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బక్కి నరేష్, ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజు మృతి సిపిఐ కి తీరని లోటు

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి**

*చింతకాని,ప్రభాతవార్త*



సీపిఐ నాయకులు ఆవుల నాగరాజు మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు.వందనంగ్రామానికి చెందిన సిపిఐ నాయకులు ఆవుల నాగరాజు బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర సమితితో సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి వందనం చేరుకొని నాగరాజు మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈసందర్భంగా జమ్ముల మాట్లాడుతూ నాగరాజు వందనం గ్రామంలో పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషిచేశాడని బ్రతికినంత కాలం నిబద్ధత గల కమ్యూనిస్టుగా బ్రతికాడన్నారు. పార్టీ పిలుపిచ్చిన ప్రతి కార్యక్రమంలో నాగరాజు ముందుండేవారని గుర్తు చేసుకున్నారు. నాగరాజు కుటుంబానికి పార్టీ ఎల్లవేళా అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల కౌన్సిల్ సభ్యులు గోగుల ఆది, బొ మల్లేశ్వరరావు, అమర్లపూడి వెంకన్న సిపిఐ గ్రామ నాయకులు ఆవుల మంగయ్య తదితరులు ఉన్నారు.

## వర్షాకాలం నేపథ్యంలో వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :*

వర్షాకాలం నేపథ్యంలో వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశముందన్నారు. పినపాక నియోజకవర్గంలోని డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్యసేవలు అందజేయాలన్నారు. ప్రతిగ్రామంలో అవగాహన కార్యక్రమాలు, హెల్త్‌క్యాంప్‌లు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా దోమల నివారణ, నీటినిల్వల తొలగింపు, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. వైద్యపరీక్షలకు సంబంధించిన రాపిడ్‌టెస్టింగ్ కిట్లతో పాటు మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. హెల్త్‌సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అనుమానిత కేసులను వెంటనే గుర్తించి ఆస్పత్రులకు పంపాలన్నారు. ప్రతి గ్రామంలో జ్వరపీడితులను గుర్తించి వారికి అవసరమైన మందులు అందజేయాలని ఆయన అన్నారు. ప్రతిరోజు పీహెచ్‌సీ పరిధిలో వచ్చిన జ్వరం కేసుల రిపోర్టులను అత్యవసర కేసులను వెంటనే ఏరియా ఆస్పత్రికి పంపాలని ఆయన తెలిపారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- మణుగూరు మున్సిపల్ కమిషనర్‌కు సీఐటీయూ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :*

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ మణుగూరు మండల సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్‌కు పలు డిమాండ్లతో కూడిన సమ్మెనోటీసు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, పల్లపు రామేశ్వరరావు, ఎన్.నాగేశ్వరరావు, సారిక తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించిన ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :*

సీజనల్ వ్యాధులను అరికట్టేలా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీతామహాలక్ష్మి, జ్యోతి అన్నారు. మణుగూరు ఏరియా ఆస్పత్రిని వారు బుధవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లాలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయని, మెరుగైన వైద్యసేవలు అందించేలా ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆస్పత్రిలో ఐసీయూ, బ్లెడ్‌బ్యాంక్, దూరప్రాంతాలకు తరలించేందుకు అంబులెన్స్ సౌకర్యాలు లేవని వెంటనే ఏర్పాటుచేయాలని జిల్లా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండలఅధ్యక్షురాలు నిర్మల, పిట్టల నాగమణి, గౌరి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతికార్యకర్త సైనికునిలా పనిచేయాలి

**- సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :*

ప్రతిఒక్క కార్యకర్త పార్టీ బలోపేతం కోసం సైనికునిలా పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతిగ్రామంలో పార్టీ నూతనకమిటీల, యూత్, విద్యార్థి, మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించారు. ప్రతిఒక్కరు పార్టీ అభివృద్ధి కోసం కృషిచేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, సోందె కుటుంబరావు, సమ్మక్క, నిర్మల, దశరథం, తోట రమేష్, ఎస్సీ నాయుడు, ఎడారి రమేష్, వేర్పుల నరేష్, సత్యనారాయణ, లక్ష్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## చలపర్తి గ్రామంలో వనభోజనాలు

*దుగ్గొండి, జూలై 2, ప్రభాతవార్త*

మండలంలోని చలపర్తి గ్రామంలో వానలు భాగా కురిసి చెరువు సమృద్ధిగా నిండి రైతుల పంటలు బాగా పండాలని పూసల సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి వద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా పూసల సంఘం అధ్యక్షులు ముదురకోల కృష్ణ మాట్లాడుతూ గత సంవత్సరం చేసిన అప్పులు తీరాలని రైతుల పంటలు బాగా పండాలని దేవునికి అప్పచెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దెబోయిన వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు, మద్దెబోయిన శ్రీకాంత్, మండల అధ్యక్షుడు ముదురగోల కుమారస్వామి, రంజిత్, వెంకన్న, శ్రీనివాస్, రాజయ్య, రాజు, అనిల్, శ్రావన్, సురేష్, రామ్‌రాజ్, అనిల్, హరిష్, అఖిల్, రాకేష్ అక్షయ్, ఐలయ్య, నరేష్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.




# మాజీ జడ్పీటీసీ పుట్ట మధు ఆరోపణలు అర్ధరహితం

**పుట్ట మధు దళితుల పక్షాన ఉన్నాను సిగ్గుచేటు**

**కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్**

*కాటారం, జూలై 2, ప్రభాతవార్త*

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దళితుల పట్ల చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి దళితులపై కపట ప్రేమ చూపిస్తున్నారని కాటారం మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ..మంథని నియోజకవర్గంలో పుట్ట మధు తన ఉనికిని కోల్పోవడంతో హైదరాబాద్ కి వెళ్ళి ప్రెస్ మీట్ పెట్టాల్సి వచ్చిందని



తెలిపారు. ఈ ప్రాంతం లో జరిగిన హత్యలు రౌడీ రాజకీయం పుట్టమధు ఎమ్మెల్యేగా తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరగాయని తెలియజేశారు. దళితులపై కపట ప్రేమ నటిస్తూ దళితులనే హతమార్చిన ఘనత పుట్ట మధుకే దక్కుతుందని, తను దళితుల పక్షాన ఉన్నానంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని, మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తారని, వారికి ఏ సమస్య వచ్చిన క్షణంలో పరిష్కారానికి కృషి చేస్తారని, ఈ ప్రాంత అభివృద్ధి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఆ పనులు చేస్తున్న వ్యక్తి మంత్రి శ్రీధర్ బాబు అని తెలిపారు. మండల స్థాయిలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు పూర్తి అవగాహన లేకుండా తమ నాయకుడు ఏం మాట్లాడిన వత్తాసు పలుకుతూ వ్యక్తిగతంగా మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు మరియు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలాల రాజు, రాకేష్, దామర వేణు, పోచం, బాపు, మహేష్, భార్గవ్, లక్ష్మణ్, లడ్డు, లస్మయ్య , శ్రీకాంత్, విక్కి, పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నేలమట్టమైన పెంకుటిల్లు

*మహాముత్తారం, జూలై 2, ప్రభాతవార్త*



మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన అరుడ రాజయ్య పెంకుటిల్లు మంగళవారం నుండి కురస్తున్న భారీ వర్షానికి బుధవారం తెల్లవారుజామున నేలమట్టం అయింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో పడడంతో భారీ ప్రమాదం తప్పింది. ఇంట్లోని వంట సామాగ్రి పూర్తిగా దెబ్బతిందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని అధికారులను వేడుకుంటున్నాడు.

## పైపులైన్ లేకేజీ పై పట్టీంపేది...!

**స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ప్రజలకు ఇక్కట్లు...**

**15 రోజులుగా వృధాగా పోతున్న త్రాగునీరు..**

**పంచాయతీ కార్యదర్శి నిరక్ష్యం తోనే పైపులైన్ లీకేజీ..?**

*మహాముత్తారం, జూలై 2, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామపంచాయితీ పరిధిలోని కిష్టపూర్ గ్రామంలో వాటర్ ట్యాంక్ ద్వారా సరఫరా అయ్యో పైపులైన్ లికేజి పై పట్టీంపు ఏదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. 15రోజులగా పైపులైన్ పగిలి త్రాగునీరు వృధాగా పోతున్న కానీ సంబంధిత అధిక్జార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన కానీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. అసలే వర్ష కాలం వర్షపు నీరు పైపు లైన్ నీరు అధికమయి ఇండ్ల లోకి నీరు చేరి అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి నిరక్ష ్యం మూలంగా ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు తెలిపారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకొని పైపు లైన్ కు మరమ్మతులు చేపట్టి గ్రామస్తులకు త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలి కోరుతున్నారు.



## ద్విచక్ర వాహనాల ప్రమాదంలో పలువురికి గాయాలు

*మహాముత్తారం, జూలై 2, ప్రభాతవార్త*





మహాముత్తారం మండలంలోని కోణంపేట మహాముత్తారం గ్రామాల మధ్య ఓ బైక్ ను మరొక బైక్కు వెనకాలనుండి ఢీ కొట్టడంతో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ఆజంనగర్ గ్రామానికి చెందిన ముదురుకోళ్ల దేవేందర్, గాజుల మధు లు బుధవారం సాయంత్రం బైక్ తో మహాముత్తారంకు వస్తుండగా కోణంపేట గ్రామానికి చెందిన గావిడి సాగర్ మహాముత్తారం వస్తుండగా మహాముత్తారం కోణంపేట గ్రామాల మధ్య అజంనగర్కు చెందిన దేవేందర్ బైక్ తో వెనుక ల నుండి ఢీ కొట్టడంతో ముదురుకోళ్ల దేవేందర్ కాలు విరిగింది. గాజుల మదు గాయలపాలయ్యడు. కోణంపేటకు చెందిన గావిడి సాగర్ కు సల్ప గాయాలు అయ్యాయి. ఈ సంఘటనలో వారికి గాయాలు కాగా రెండు బైక్ లు దెబ్బతిన్నాయి.

## కేయు సోషల్ సైన్స్‌డీన్ ఆచార్య సురేష్‌లాల్‌కు సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 2 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ సోషల్ సైన్స్ డీనుగా నియమితులైన ఆచార్య బి.సురేష్‌లాల్‌కు అర్థశాస్త్ర విభాగపు అధ్యాపకులు పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానం చేశారు. ఆచార్య సురేష్ లాల్ ప్రస్తుతం అర్థశాస్త్ర విభాగాధిపతిగా పాలకమండలి సభ్యులుగా దూరవిద్య కేంద్ర సంచాలకులుగా ఆర్ట్స్ డీన్‌గా కూడా పనిచేస్తున్నారు. ఆచార్య సురేష్‌లాల్‌కు పలువురు అధ్యాపకులు విద్యార్థి సంఘాల నాయకులు అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్ డాక్టర్ సాంబశివరావు డాక్టర్ రాజేష్ డాక్టర్ రమేష్ డాక్టర్ సత్యనారాయణతో పాటు అనేక విభాగాలకు చెందిన అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



## మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఓసీ క్వారీలోకి వర్షపు నీరు చేరడంతో బుధవారం కోల్ ప్రొడక్షన్‌కు, ఓబీ వెలికితీతకు పూర్తిగా బ్రేక్‌పడింది. అంతర్గత రోడ్లన్ని బరదమయం కావడంతో యంత్రాలన్ని ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో బొగ్గు ఉత్పత్తితోపాటు, ఓబీ వెలికితీతకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఏరియా అధికారులు ఓసీ క్వారీలోకి చేరిన నీటిని మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు బయటకు పంపుతున్నారు. వర్షం వల్ల కోల్ ప్రొడక్షన్ జరగకపోవడంతో నిల్వ ఉన్న బొగ్గును ట్రాన్స్‌పోర్టు చేసినట్లు ఏరియా అధికారులు తెలిపారు.

## పనిప్రదేశంలో రక్షణ ముఖ్యం

**- తప్పనిసరిగా రక్షణ పరికరాలు ధరించాలి**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :*

ప్రతినిమిషం పనిప్రదేశంలో రక్షణచర్యలు ముఖ్యమని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా ఎంవీటీసీ కార్యాలయంలో నిర్వహించిన ఈపీ ఆపరేటర్లు, హెవీడ్రైవర్ల సేఫ్టీ డవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ శిక్షణాతరగతుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉద్యోగి ఏమాత్రం ప్రమాదాలకు అవకాశం లేకుండా రక్షణ పరికరాలు తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రమాదమనేది ఎప్పుడు ఎక్కడ ఏరూపంలో వస్తుందో తెలియదు కాబట్టి ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పకుండా తీసుకోవాలన్నారు. మణుగూరు ఏరియాలో ప్రమాదాలకు ఏమాత్రం అవకాశం లేకుండా ఆయా గనులు, డిపార్టుమెంట్ల నందు రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇవి ఎంతగానో సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రతి ఉద్యోగి ప్రమాదాలను నివారించడంలో తమ పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం(సేఫ్టీ) కార్పోరేట్ సీహెచ్.శ్రీనివాస్, కొత్తగూడెం జీఎం(సేఫ్టీ) తివారీ, ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటరామారావు, డీజీఎం విజయ్‌కుమార్, ఎంవీటీసీ మేనేజర్ జి.నాగేశ్వరరావు, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఎండీ.షాబుద్దీన్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, ఎంవీటీసీ డిప్యూటీ మేనేజర్ రామకృష్ణ, సూపర్వైజర్లు, ఈపీ ఆపరేటర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# అరుణాచల గిరి ప్రదక్షణ చేయు భక్తులకు ఆర్టీసీ శుభవార్త ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

జులై 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షి ణ చేయాలనుకునే భక్తులకు ఆర్టీసీ శుభవార్త తెలియజేసింది. అరుణాచలంలో జులై 10న జరిగే గిరి ప్రదక్షి ణ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీ జి ఎస్ ఆర్ టి సి వరంగల్1 డిపో నుండి ఏర్పాటు చేయడము జరిగింది.సర్వీసు నంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు జూలై 8 న మధ్యాహ్నాము 03.00 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి జూలై 9 వతేదీ ఉదయము 06:00 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనము మరియు మధ్యానము 01:00 గంటలకు వెల్లూరులోని శ్రీ మహాలక్షి ్మ అమ్మవారి దర్శనం అనంతరం సాయంత్రం 07.00 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది.అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షి ణ పూర్తయిన తర్వాత 10/07/2025 తేదీ మధ్యానము అరుణాచలం నుంచి బయలుదేరి 11/07/2025 తేదీ ఉదయము శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నదికి వెళ్తుంది. అక్కడ దర్శనానంతరం బీచుపల్లి హనుమాన్ ఆలయం దర్శనం అనంతరం హన్మకొండ కు చేరుకుంటుంది.. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా



టీ.జి.ఎస్.ఆర్టీసీ అందిస్తోంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.5000 గా పిల్లలకు రూ.3500 గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు, టోలు టాక్సులు, మరియు బోర్డర్ టాక్స్ కలుపుకొని టూర్ ప్యాకేజీ గా అందిస్తుంది. ..అరుణాచల గిరి ప్రదక్షి ణ కు భక్తుల రద్దీ దృష్ట్యా హన్మకొండ బస్ స్టేషన్ నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీ.జి.ఎస్.ఆర్టీసీ వరంగల్1 డిపో ఏర్పాటు చేసింది. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షి ణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలి అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ టూర్ ప్యాకేజీని సంస్థ అధికారిక వెబ్ సైట్ఠ్ లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చు. ఈ అరుణాచల గిరి ప్రదక్షి ణ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.5000 గా పిల్లలకు రూ.3500 గా సంస్థ నిర్ణయించింది. వరంగల్, హనుమకొండ, కాజీపేట మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని హనుమకొండ బస్టాండ్ తో పాటు సమీప టీ.జి.ఎస్.ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి సమాచారం కోసం 9063407493, 7780565971, 9866373825, 9959226047 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు అని టీ.జి.ఎస్.ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను ఒక ప్రకటనలో తెలిపారు.




# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



జూలై 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

02 07 2025 న ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ మరియు సీనియర్ సిటిజన్స్ ఫోరం తెలంగాణ వరంగల్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో " మన వేదిక బంక్వేట్ హాల్ " లో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టిసి వరంగల్ రీజియన్ లోని తొమ్మిది డిపో నుండి సుమారు 300 మంది రిటైర్డ్ ఉద్యోగులు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనం లో శ్రీనివాస్ రెడ్డి ఇంద్ర జాల ప్రదర్శన అందరిని అలరించింది. అలాగే ఏడి దాస్ మధురమైన ఘంటసాల పాటలు పాడి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన రిటైర్ ఉద్యోగులందరికీ టి దేవేందర్ రావు చక్కని భోజనం వసతులను కల్పించారు. ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ సీనియర్ సిటిజన్స్ ఫోరం వరంగల్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను చర్చించడం జరిగింది. ఆంజనేయులు, ఉత్తమాచారి, రీజినల్ అధ్యక్షులు, కే.దేవేందర్ రెడ్డి, రీజినల్ కార్యదర్శి, యస్.యస్. మోహన్, ప్రచారం కార్యదర్శి రాజమోళి, రీజినల్ ముఖ్య నాయకులు మనోహర్, బి ఎన్ రావు, పట్టాభి లక్ష్మయ్య , ఎం.ఎస్.రావు , రవీందర్, పొగాకు సాంబయ్య, ఎల్ ఎన్ రావు, హగ్రీవాచారి కె.జె రాములు లతో పాటు వివిధ హోదాల్లో రిటైర్ అయిన ఏ డి సి లు సూపర్వైజర్లు ఇతర రీజినల్ ముఖ్య సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కాలేజీల బంద్ విజయవంతం

జులై 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ 72 గంటల బంద్ పిలుపులో భాగంగా ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ నాయకులు కాకతీయ యూనివర్సిటీ నుండి బైక్ ర్యాలీ చేపట్ట పింగిలి డిగ్రీ కాలేజ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మాస్టర్ జి న్యూసెన్స్ వాగ్దేవి మీదిగా కేడీసీ డిగ్రీ కాలేజీ వద్దకు చేరుకున్న బైక్ ర్యాలీని ముగించుకొని కేడీసీ కాలేజ్ విద్యార్థులతో కేడీఎస్ కాలేజీ నుండి అశోక జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టి అశోక జంక్షన్ లో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీలలో డొనేషన్ పేరిట ప్రైవేట్ కళాశాలలు పేద విద్యార్థుల నుండి ఎక్కువ మొత్తము ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు రక్తం తాగుతున్నారని తక్షణమే డొనేషన్ పేరు మీద జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పూనుకుంటున్నదని, వైఖరిని మార్చుకొని తక్షణమే పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది, లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పి డి ఎస్ యూ అలుపెరగని ఉద్యమాలకు కుంటుందని ఏ విద్యార్థులైతే బి ఆర్ ఎస్ ను గద్దదింపారు ఆ విద్యార్థులే మీ పతనానికి పూనుకుంటారని హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా వర్గ సభ్యులు ప్రకాష్ రాజేష్ అనిల్ వివిధ కాలేజీల పి డి ఎస్ యూ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

జూన్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

బుధవారం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరిష్ ని బుధవారం సాయంత్రం వారి కార్యాలయంలో కలిశారు. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మీడియా తో మాట్లాడుతూహనుమకొండ పట్టణంలోని జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ఏళ్లుగా గుడిసెల్లోని నివసిస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీని కచ్చితంగా అర్హులకే ఇవ్వాలని కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు ఏండ్లుగా జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించి అక్కడ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు చేపట్టిన నేపథ్యంలో వారికే తప్పకుండా డబుల్ బెడ్ రూమ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణం పంపిణీ తాత్సారం... జరిగినా... ప్రభుత్వం మారినా లబ్ధిదారులకు అన్యాయం చేయవద్దని సూచించినట్లు తెలిపారు. భద్రకాళి చెరువు పనుల్లో పారదర్శకత లోపించిందని, విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్లు తెలిపారు. భద్రకాళి చెరువు పూడికతీత, భద్రకాళి చెరువు బ్యూటిఫికేషన్ రెండు పూర్తిస్థాయిలో జరగలేదని, ఇందుకోసం



కేటాయించిన కోట్లాది నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, విచారణ చేపట్టాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు జానకిరాములు, ముర్తజా, వినీల్ రావు, శ్రీధర్, విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్, వీరస్వామి, శ్రీకాంత్ చారి పాల్గొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయమై... సిరికొండ మధుసూదనా చారి గారు, వినయ్ భాస్కర్ గారితో కలిసి కలెక్టర్ ను అంబేద్కర్ నగర్ బస్తీ కమిటీ సభ్యులు కలిశారు... కలిసిన వారిలో ఎర్ర చంద్రమోళి, సౌరం రఘు, రమేష్, సాయి కుమార్, రూప తదితరులు కలిసిన వారిలో ఉన్నారు...

# వృద్ధ దంపతులకు ఆర్థిక సహాయం

హసన్ పర్తి, జులై 2, ప్రభాతవార్త.



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్హసన్ పర్తి కి చెందిన వేల్పుల రాములు యాదవ్(74) గట్టమ్మ(70) వృద్ధ దంపతులకు సహాయార్థం కందుకూరి కృష్ణ మూర్తి రూపాయలు 20,000/ ఆర్థికసహాయం అందచేశాడు. వృద్ధ దంపతులకు జీవనోపాధి కష్టమవుతున్న విషయాన్ని తెలుసుకున్న కృష్ణమూర్తి మానవతా దృక్పథంతో వారికి ఈ సహాయం చేసినట్లు తెలిపాడు.ఈ కార్యక్రమంలో వేల్పుల రాములు యాదవ్ గట్టమ్మ దంపతుల కుమారుడు వేల్పుల అంజి యాదవ్ కందుకూరి చంద్రమోహన్, వీసం కరుణాకర్ రెడ్డి, వేల్పుల సంపత్ యాదవ్, దాడి రాజు యాదవ్, అట్ల కరుణాకర్ యాదవ్, కొమ్ము అంజి యాదవ్, మారం కుమార్ యాదవ్, వేల్పుల రమేష్ యాదవ్, వేల్పుల మహి యాదవ్, దాడి రణధీర్ యాదవ్, తోట చిన్న సారంగం,తలకొక్కుల మల్లయ్య, మాటేటి కుమారస్వామి, సంద్రు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విహారయాత్రకు వరంగల్ 2 డిపో ప్రత్యేక బస్సు

జూన్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

02072025 న మంగళవారం వరంగల్2 డిపోమేనేజర్ వెల్దండి జ్యోత్స్న విహారయాత్ర కు వెళ్లే బస్సు ప్రయాణికుల కొరకు ప్రత్యేక టూర్ ప్యాకేజ్ ప్రకటన విడుదల చేసినారు. అందులో భాగముగా టి జి ఎస్ ఆర్ టి సి టూర్ ప్యాకేజీ లొ భాగముగా05072025 శనివారం రోజు రామప్ప మల్లూరు భోగతా జలపాతం ఎక్స్ప్రెస్ బస్సు ద్వారా ఉదయం హన్మకొండ బస్టాండ్ నుండి ఉదయం 5 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 9 గంటలకు హన్మకొండ చేరుకుంటుందని, ఒక్కొక్కరికి సందర్శనకు 550/. అలాగే హాఫ్ టికెట్ 350/ లనుధర నిర్ణయించినట్టు తెలియజేశారు. ప్రయాణికులు తమతమ కుటుంబ సభ్యులతోబం ధుమిౖ తులతో ఒక రోజు ఆనందముగా గడుపడానికి ఇట్టి సౌకర్యాన్ని వినియోగించు కోవాలని డిపో మేనేజర్ జ్యో తెలిపారు. ఇట్టి విషయమై సలహాలు సంప్రదింపులు సూచనల కొరకు అలాగే వారి సీట్ రిజర్వేషన్ కోసమై 9866832734 సెల్ నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని డిపో మేనేజర్ వెల్దండి జోత్స్న ఒక ప్రకటనలో తెలియజేశారు.






# మంగపేట మండలంలోని వైద్య శిబిరాలు

## విద్యార్థులకు పరీక్షలు

*మంగపేట జూలై2, ప్రభాతవార్త.*

జిల్లా కలెక్టర్, డీ ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు మంగపేట మండలంలోని బుధవారం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ్రమ స్కూల్, గర్ల్స్ హాస్టల్లో హెల్త్ క్యాంపు నిర్వహించారు , విద్యార్థులు అందరికీ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి, చేతుల పరిశుభ్రత గురించి, తినేముందు తిన్న తర్వాత శుభ్రంగా కడుక్కోవాలని, హాస్టల్లో బట్టలు కానీ టవల్స్ కానీ తడి లేకుండా పొడిగా ఉంచుకోవాలని ఒక్కరివి ఇంకొకరు వాడకూడదు అని దీనివలన చర్మ వ్యాధులు తగ్గించవచ్చని వివరించడం జరిగింది, ఒకవేళ పిల్లలు జ్వరం వస్తే వెంటనే చుంచుపల్లి ఆస్పత్రికి తీసుకొని రావాలని వార్డెన్ కి, ప్రిన్సిపల్ సార్ కు సూచించారు ఓపీ60, జ్వరం 2, ఉన్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున, పద్మ హెచ్ వీ,భాగ్యలక్ష్మి ఏ ఎ ఎన్ ఎం నాగమణి, నవ్యరాణి ఆశలు పాల్గొన్నారు.. జిల్లా కలెక్టర్, డీ ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు బుధవారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన బాలురుల సంక్షేమ హాస్టల్ లో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది, విద్యార్థులందరికీ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి, చేతుల పరిశుభ్రత గురించి, తినేముందు తిన్న తర్వాత శుభ్రంగా కడుక్కోవాలని, హాస్టల్లో బట్టలు కానీ టవల్స్ కానీ తడి లేకుండా పొడిగా ఉంచుకోవాలని ఒక్కరివి ఇంకొకరు వాడకూడదు అని దీనివలన చర్మ సంబంధిత వ్యాధులు తగ్గించవచ్చని అవగాహన కల్పించడం జరిగింది. ఒకవేళ పిల్లలు జ్వరం వస్తే వెంటనే మంగపేట ఆస్పత్రికి తీసుకొని రావాలని వార్డెన్కి సూచించడం జరిగిందని.. ఓ పీ 68, జ్వరం 1, ఉన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సోమ అఖిల, తిమ్మంపేట పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ చందా మనోజ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ పద్మ , సత్యమ్మ, ఆశా కార్యకర్తలు రజిత, సమ్మక్క లు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

### టియుఎఫ్ జిల్లా అధ్యక్షులు మురహరి భిక్షపతి

### టి యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య

*ములుగు, జూలై 2, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు వద్ద ఉద్యమకారుల ఆధ్వర్యంలో చేపట్టిన శాంతి దీక్షలో పాల్గొని మాట్లాడారు.ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని అన్నారు .ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రతి ఉద్యమ కారుడికీ 250 గజాల ఇంటి అడుగు స్థలం, గుర్తింపు కార్డు,25000 రూపాయల పెన్షన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని అన్నారు. ప్రస్తుతం ఉద్యమకారులను ప్రభుత్వ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే హామీలను అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పాల్గొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ పాల్గొని సంఘీభావం తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య,జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముజాల భిక్షపతి,గౌరవ సలహాదారు సర్దార్ పాషా,కోశాధి కారి దర్శనాల సంజీవ,మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి,పత్తి గోపాల్ రెడ్డి,బోరాల రాజేశ్వర్ రావు, గుళ్లగట్టు సంజీవ, ,దగ్గు ప్రభాకర్ రావు, నర్ర భద్రయ్య, బోయిని సదయ్య, సాధం గట్టయ్య,అజ్మీరా నరేష్, గాదె శ్రీనివాస్,మెట్టు మల్లయ్య,జాజ నర్సింహులు,శెట్టి శ్రీధర్, గాజుల శ్రీనివాస్,,కదారి తిరుపతి,బైకాని ఒదేలు నూనె శ్రీనివాస్,ఈసం స్వరూప, నూనవత్ సమ్మక్క,బండి లక్ష్మి,సయ్యద్ సఫీయ,మాధరి లక్ష్మి,యాణాల ఉపేంద్ర,యాస కలమ్మ,సామ సరోజన,సామ సమ్మమ్మ,గుండు ఆరోజన,కాటూరి సుగుణ,ఎంకటి పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## తారమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ

*ములుగు, జూలై 2, ప్రభాతవార్త :*

సూర్యనేని తారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు. తారమ్మ కుమారులు సూర్యనేని ప్రభాకర్ రావు, సూర్యనేని వెంకటేశ్వరరావు, సూర్యనేని రమేష్ రావులను వారి స్నేహితులు పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల సతేంద్రం, తండా రమేష్, సర్వర్ అహ్మద్, కొత్తపల్లి ఆనందం, వెంకటేశ్వరరావు, గువ్వ నారాయణ, లాల్ సింగ్, సంతోష్, సూత్రాల రవీందర్, మహమ్మద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా ధరకు రెక్కలు

### బస్తాకు 20 నుండి 50 రూపాయలు ఎక్కువ వసూళ్లు

### రైతులను నిలువు దోపిడీ చేస్తున్న ఫర్టిలైజర్ వ్యాపారులు

### పట్టించుకోని వ్యవసాయ జిల్లా అధికార యంత్రాంగం

*ములుగు, జూలై 2, ప్రభాతవార్త,*



ములుగు జిల్లాలో యూరియా ధరలకు రెక్కలు వచ్చాయి. ఒక్కొక్క బస్తాకు వ్యాపారులు అదనంగా 20 నుండి 50 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. రైతుల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని ఫర్టిలైజర్ వ్యాపారులు నిలువు దోపిడీ చేస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా యూరియా కు రైతుల నుండి డిమాండ్ పెరగడంతో వ్యాపారులు ఇదే అదనుగా అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. వివరాలలోకి వెళితే.., జిల్లాలోని ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడువాయి, మల్లంపల్లి మండలాలలో ముందస్తు వర్షాలు కురవడంతో రైతులు పత్తి, మొక్కజొన్న, వరి, సాగుకు సిద్ధమయ్యారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు యూరియా అవసరం అధికంగా ఉండడంతో రైతులు యూరియా కొనుగోళ్లకు షాపుల ముందు క్యూ కడుతున్నారు. భవిష్యత్తులో యూరియా దొరుకుతుందో దొరకదో అనే ఉద్దేశంతో కొంతమంది రైతులు ముందస్తుగా అధిక మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ ఉంచుకుంటున్నట్లు తెలుస్తుంది. కొంతమంది రైతులయితే యూరియాను పొలాల వద్దకు తరలించి అక్కడే నిల్వ చేసుకుంటున్నారు. ఈ రకంగా చేయడం వల్ల గత రెండేళ్ల క్రితం కురిసిన అతి భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదలలో యూరియా సంచులు కొట్టుకుపోయి తీవ్ర నష్టాలను చవి చూశారు. వాస్తవంగా యూరియా ధర 280 రూపాయలు ఉండగా సింగిల్ విండోలు అదనంగా ఐదు రూపాయలు హమాలి చార్జీలు కలిపి 285 రూపాయలు వసూలు చేస్తున్నారు. అదే ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో 300 నుండి 330 రూపాయల వరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లు రైతులు తెలిపారు. నియంత్రించాల్సిన మండల వ్యవసాయ అధికారులు జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యూరియా ధరలను నియంత్రించాలని పలువురు రైతు సంఘాలు, రైతులు, జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

## కూరగాయల మాటున పశువుల అక్రమ రవాణా

### పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనం పట్టివేత

*ప్రభాతవార్త ఏటూరు నాగారం :*





కూరగాయల మాటున పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నడీసీఎం వాహనాన్ని ఏటూరునాగారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బుదవారం ఉదయం ఏటూరునాగారం చెక్పోస్ట్ వద్ద పోలీసులువాహన తనిఖీలు నిర్వహిస్తుండగా. కూరగాయల ట్రేలతో వస్తున్న డీసీఎం వాహనం TS07UN1227 అనుమానస్పదంగా కనిపించడంతో అట్టి వాహనాన్ని ఆపి తనికీ చేయగా అందులో అక్రమంగా 28 పశువులను తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగిందని వెంటనే అట్టి డీసీఎం వాహనాన్ని ఏటూరునాగారం పోలిస్ స్టేషన్ తరలించడం జరిగిందన్నారు. నిందితులు కంబాలపల్లి రమేష్ ,తక్కలపల్లి గ్రామం రంగారెడ్డి జిల్లా ,హరికృష్ణ హరిజన్ , దేంగా కూడా నవరంగ్పూర్ ఒడిస్సా , సత్తూరి రామకృష్ణ ,హైదరాబాద్, అనే ముగ్గురు వ్యక్తులు ఒరిస్సా రాష్ట్రం నవరంగ్ పూర్ నుండి హైదరాబాద్ కు పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు పట్టుబడిన ముగ్గురి వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో చోరీ

*ప్రభాతవార్త ఏటూరు నాగారం :*

మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఆలయం తలుపుల తాళాలను పగలగొట్టి లోనికి ప్రవేశించి హుండీలోని డబ్బులు ఎత్తుకువెళ్ళినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రాజ్ కుమార్ బుధవారం ఉదయం ఆలయాన్ని సందర్శించి సీసీ కెమెరా ఫుటేజ్ లను పరిశీలించి జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు



# చేస్తున్న అభివృద్ధి కనిపిస్త లేదా?

### మంత్రి సీతక్క జిల్లా అధ్యక్షులు అశోకన్నపై తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్

మంగపేట జూలై2, ప్రభాత వార్త.

నమస్తే తెలంగాణ పత్రికకు నిప్పటించిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య. నిరంతరం జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు అశోకన్న అని ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎన్నికను తన భుజస్కందాలపై వేసుకొని గెలిపించిన నాయకుడు అశోకన్న అని అన్నారు గుమ్మడి సోమయ్య. మంగపేట మండలకేంద్రం లోని బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అత్యవసర సమావేశాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య విచ్చేసి తప్పుడు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ సొంత పత్రికను కాల్చారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా బీఆర్ఎస్ సొంత పత్రికలో ప్రచురిస్తున్నటువంటి తప్పుడు వార్తలను మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిం చారు, అదేవిధంగా మా నాయకుడు నిత్యం అనుక్షణం ప్రజాహితమై ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రతిక్షణం రాష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తూ



ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తు, గత శాసనసభ ఎన్నికలలో పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మెల్సీ ఎన్నికలను తన బుజస్కందాలపై వేసుకొని అత్యధిక మెజారిటీతో అభ్యర్థులను గెలిపించి నిత్యం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీని బలోపితానికి కృషి చేస్తూ సీనియర్ జూనియర్ అనే భేదం లేకుండా అందర్నీ సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తనదైన శైలిలో ప్రతి గడపగడపకు వాడవాడనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో నిత్యం చర్చించి ప్రజలందరికీ అందే విధంగా ప్రణాళికలను చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని 100!! విజయతీరాలకు తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు చేస్తున్న మా నాయకుడి పై ఎవరో ఆకాశ రామన్న (నాగన్న) పేరుతో ఇష్టం వచ్చిన రీతిలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్నపై తప్పుడు వార్తలు రాసిన యాజమాన్యం తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి ,బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర వహించాలి ( ప్రజా సమస్యలను ప్రభుత్వానికి సూచన చేసే విధంగా ఉండాలి తప్ప ) ప్రజా నాయకులపైన బురద చల్లాలి అనే చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో. జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నరసింహరావ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, తిరుపతి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుసేన్, మండల సీనియర్ నాయకులు కాకర్ల శ్రీనివాస్, ఎర్రంగారి సురేష్, బసరికాని హరికృష్ణ, బోడ బొర్రయ్య, పైగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల నరేష్, బోడ రామచంద్ర, ఏంపల్లి విరస్వామి, మూగల చంటి, బసరికాని నాగార్జున, గజర్ల రాజు, మద్దెల ప్రవీణ్, మెడిద సతీష్, భూక్యా కుమార్, దుర్గం ప్రసాద్, బిల్పటి నరేష్, గద్దల సాయి, రవి, తదితరులు పాల్గొన్నారు....

## ఏటూరునాగారం వార్త

### పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

గోవిందరావుపేట ప్రభాతవార్త.



గత నాలుగు క్రితం పోయిన సెల్ ఫోను వెతికి పట్టుకున్నపసర పోలీసులు బుధవారం బాధితునికి అప్పగించారు. (సిఈఐఆర్)తో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో పసర పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మండలంలోని ఎల్బీనగర్ గ్రామానికి చెందిన బొగ్గుల రవి అనే వ్యక్తి ఎల్బీనగర్ గ్రామం నుండిపసర వస్తుండగా గోవిందరావుపేట సమీపంలో ఫోను పోగొట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి, ఆయన తమ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పసర పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ (సీఈఐఆర్) అప్లికేషన్ ఉపయోగించి పోయిన సెల్ఫోను వెతికి పట్టుకున్నారు. ఈ క్రమంలో పసర ఎస్ ఐ బాధితునికి బుధవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఫోన్ ను స్వయంగా అందజేశారు. ఫోన్ రికవరీ చేయడంలో బాధ్యతగా వ్యవహరించిన సి ఈ ఐ ఆర్ ఆపరేటర్ కానిస్టేబుల్ రతన్ సింగ్ ను అభినందించారు.

## జూన్ నెలలో 109 శాతం బొగ్గు ఉత్పత్తి

### - వివరాలు వెల్లడించిన ఏరియాజీఎం శాలెంరాజు

రుద్రంపూర్, జూలై 2 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా 2025-2026 ఆర్థిక సంవత్సరం జూన్ నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 11.27 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 12.23 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 109శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినది ఏరియా జీఎం శాలెంరాజు చెప్పారు. బుధవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు 37.40 లక్షల టన్నులకు గాను 38.29 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 102 శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించామని, రోడ్డు, రైల్ ద్వారా 13.75 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు 41.94 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అని అలాగే నూతనంగా అనుమతులు వచ్చిన వీకే ఓసి ప్రాజెక్ట్ పనులు అతి త్వరలో ప్రారంభిస్తామని కొత్తగూడెం ఏరియా జిఎం వెల్లడించారు. కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 668 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగినధి మరియు 72 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినది. ఒకరికి నెలవారి బృతి మంజూరు చేయటం జరిగినది. గత ఆర్థిక సంవత్సరం(202425) లో 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ ని కొత్తగూడెం ఏరియా 315 దరఖాస్తులకు గాను 60 మందికి ఇంటి రుణంపై వడ్డీని ఇవ్వడం జరిగింది మిగిలిన 255 మందికి సరైన పత్రాలు సమర్పించినచో మంజూరు పత్రాలు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఓ. టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే. హాన సుమలత, డి.జి.ఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డి.జి.ఎం (ఐ.ఈ) ఎన్. యోహన్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి ఎం. శ్రీ రమేష్, డిజిఎం (ఈ ఎం) టి. శ్రీకాంత్, డివై పిఎం హరీష్ గోవర్ధన, సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్ సాగర్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.




## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

### - అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందండి

### - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, జూలై 2 - ప్రభాతవార్త:




ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24 7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఆస్కి డైరెక్టర్ ను కలిసిన కమిషనర్

### మర్యాదపూర్వకం గా కలిసి పూలమొక్క అందజేత

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) డైరెక్టర్ డా. జనార్ధన రెడ్డిని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నేపద్యం లో డైరెక్టర్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురు బల్దియా కు శానిటేషన్ విభాగం లో ఆస్కి సాంకేతిక సహకారం అందిస్తున్నందున అట్టి ప్రాజెక్ట్ ల గురించి చర్చించారు.


## ఆటో యూనియన్ గణేష్ టెంపుల్ అధ్యక్షుడిగా సమ్మయ్య

కొత్తగూడెం టౌన్, జూలై 2 - ప్రభాతవార్త:

కొత్తగూడెం నుండి అని శెట్టిపల్లి మరియు బొమ్మల పెల్లికి వెళ్లే ఆటో సభ్యులు నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి అడ్డా అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ అడ్డ అధ్యక్షునిగా సమ్మన్న తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. వారికి జిల్లా కమిటీ ద్వారా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. రాష్ట్ర అధ్యక్షులు జమలన్న ఆదేశానుసారం జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, పట్టణ కార్యదర్శి ఎస్ డి పాషా ల ఆధ్వర్యంలో ఈ అడ్డా కమిటీని వేయడం జరిగినది అనంతరం రెండు సంవత్సరాలకు గాను పూర్తిస్థాయి కమిటీని వెల్లడించడం జరిగినది. అడ్డ వర్కింగ్ ప్రెసిడెంట్గా రామ్మూర్తి, కార్యదర్శిగా వాసు, ఉపాధ్యక్షులుగా పూర్ణచంద్రరావు , ఎస్. రవి, ఆర్గనైజర్ గా కుమారస్వామి, జు.జగదీష్ జగదీష్, కోశాధికారిగా సందీప్ మరియు గౌరవ సలహాదారుగా కిషన్ కమిటీ సభ్యులుగా ఉన్నారు.

# ఊరిస్తూ... ఊపిరితీస్తున్న మేఘాలు..!

- వానమ్మా.. ఓసారి వచ్చి పోవమ్మా..
- భారీ వర్షాలకోసం రైతన్న నిరీక్షణ
- సాగుచేయాలా.. వద్దా.. అన్నదాత ఆవేదన
- వర్షాలు కురిస్తేనే పంటలు గట్టెక్కే పరిస్థితి



**బచ్చన్నపేట, జూలై 2 ప్రభాతవార్త :**
వానకాలం మొదట్లో వర్షాలు మురిపించి ఇప్పుడు ఏడిపిస్తున్నట్టుగా కాలం ఉంది... వానల్లేక ఎండుతున్న పంటలను చూసి దిక్కుతోచని స్థితిలో రైతున్నలున్నారు. జూన్, జూలై నెలల్లో ఆరుతడి పంటలు వేసుకున్నారు. వరివేసే వానలైతే పడనేలేదు. మొదటి నుంచీ వర్షాలు కురియడం లేదు. మేఘాలు వచ్చి మాయమవుతున్నాయి తప్పితే వర్షించడం లేదు. బచ్చన్నపేట మండలంలో సాగునీటి వనరులు పెద్దగా లేవు. ఎక్కువగా బోర్లపై సాగు చేస్తున్నారు. వర్షాలు కురిస్తేనే పంటలు గట్టెక్కే పరిస్థితి నెలకొంది.

**- వానమ్మా.. ఓసారి వచ్చి పోవమ్మా..:**

వర్షించుమా అంటూ అన్నదాతలు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. బచ్చన్నపేట మండలవ్యాప్తంగా పలుప్రాంతాల్లో మేఘాలు కనిపిస్తున్నా కొద్దిపాటి జల్లులు మాత్రమే కురుస్తున్నాయి. వారం క్రితం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసినా పొలాలు పూర్తిస్థాయిలో పదును కాలేదు. కురిసినచోట అరపదును కావడం, మరికొన్ని చోట్ల అదీ లేకపోవడంతో రైతులు వర్షాల కోసం నిరీక్షిస్తున్నారు. పొలాలు పదును కాకుండానే దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేసుకుంటున్నారు. వర్షాలు కురిసి భూములను దున్నిన ప్రాంతాల్లో గొర్రు తోలి విత్తుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయా ప్రాంతాల్లో మరోమారు భారీ వర్షం కురిస్తేనే విత్తనాలు నాటేందుకు వీలుంటుంది. కొన్నిచోట్ల గతంలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు విత్తనాలు నాటగా ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో విత్తనాలు నేలలో మగ్గి మొక్క మొలవకుండా పాడవుతున్నాయి. దీంతో వర్షాలకోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

**- సాగు చేయాలా.. వద్దా..దిక్కుతోచని స్థితిలో రైతన్న..:**

బచ్చన్న పేట మండలంలో ఒక గ్రామంలో వర్షంఉంటే మరో గ్రామంలో వర్షం ఉండటం లేదు. దీంతో అధిక నీరు అవసరమైన పంటలసాగుకు రైతులు అయోమయంగా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రస్తుతం వరి నారు పోసుకునే పరిస్థితి. నారు పోస్తే వర్షాలు పడి బోర్లలోకి నీరు వస్తాయో లేదోనని అయోమయంలో రైతులు ఉన్నారు. ఒకవేళ బోర్లలో నీరు రాకుంటే అధిక పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోయో పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు. దీంతో కొందరు రైతులు అధిక నీటితో అవసరమైన పంటలకు దూరమవుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ఎక్కువ ఎకరాల్లో వరిసాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎస్సై శభాష్

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**టేకుమట్ల జూలై 02 ప్రభాత వార్త**
ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తున్న ఎస్సై సుధాకర్ శభాష్ అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. మండలంలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని స్థానిక ఎస్ఐ సుధాకర్ ఆదేశించారు . ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి తి.సంపత్ రావు, చిట్యాల సీఐ డి.మల్లేష్ , టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్, ఉచ్ ఫసియుద్దిన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నతమైన విద్య

- విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్ ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**జనగామ రూరల్, జూలై 2 ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన విద్య, పౌష్టికాహారం అందుతుందని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం జనగామ మండలం ఓబుల్ కేశవాపుర్‌లోని జడ్పీ హైస్కూల్‌ని కలెక్టర్ సందర్శించి 9,10 తరగతిలో విద్యార్థుల సామర్థ్యాలను, డిజిటల్ బోధన తీరును, పిల్లలకు ఏంవండి పెట్టారని మధ్యాహ్నం భోజన గురించి, అంగన్వాడిలో ఉన్న చిన్నారులను, ప్రి ప్రైమరీ క్లాసును సందర్శించి అందులోని విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ స్వయంగా తెలుసుకున్నారు. ముందుగా విద్యార్థులను యూనిఫార్మ్లు, నోట్‌బుక్స్ అందరికి వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం టెన్త్‌క్లాస్ విద్యార్థులకు సంబంధించి డిజిటల్ బోధన తీరును పరిశీలించి దాని ఆవశ్యకతను విద్యార్థులకు తెలియచేశారు. గత సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో జిల్లాకు మూడోస్థానం లభించిందని, ఈసారి ఫలితాల్లో జిల్లాకి మొదటి స్థానం వచ్చేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఏవైనా కష్టమైన సబ్జెక్టులు ఉంటే ఇప్పటినుంచే వాటిమీద పట్టు సాధించేలా నిరంతరం ప్రాక్టీస్ చేయాలన్నారు. భవిష్యత్‌లో మీరు ఏంకావాలని అనుకుంటున్నారని ప్రతీవిద్యార్థిని అడిగి తెలుసుకొని, ఇప్పటినుంచే భవిష్యత్తులో ఏంకావాలో కరెక్ట్‌గా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికనుగుణంగా నిరంతరం కష్టపడాలన్నారు. ఈరోజు ఏం భోజనం పెట్టారు, మెనూ పాటించారా లేదా అనే విద్యార్థులను, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మెనూలో ఉన్నది కాకుండా పిల్లలకు వేరేది వండిపెడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం అంగన్వాడి పాఠశాలలోకివెళ్లి చిన్నారులు ఎంతమంది ఉన్నారు, వాళ్ళ బరువు ఎత్తు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారా లేదా అడిగారు. చివరగా ప్రీ ప్రైమరీ తరగతిలోకి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ భోజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలకార్మికుల నిర్మూలనకై కృషిచేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**



బాలకార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాలకార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్‌లను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అన్నారు. గత ఏడాది ఆపరేషన్ స్మైల్-25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్‌మెంట్‌లో కలసి పనిచేసి 25మంది పిల్లలను రిస్క్యూచేయడం జరిగిందని, అందులో భాగంగా 14మంది యాజమానులపై వివిధ పోలీస్ స్టేషన్‌లలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ ముస్కాన్-24కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22మంది పిల్లలను రిస్క్యూచేయడం జరిగిందని వారిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. బాలకార్మిక నిర్మూలనకు క్షేత్రస్థాయిలో సంబందిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం జూలై 1 నుండి 31వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్-11పోస్టర్‌ను ఆవిష్కరించారు. చిన్నపిల్లలకు సంబందించి ఎలాంటి సమస్యలు ఉన్నా చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లు 1098, 112నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిణి శిరీష, డిఎస్పి తిరుపతిరావు, డిఈవో రవీందర్‌రెడ్డి, డియంహెచ్‌వో రవిరాథోడ్, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ నాగవాణి, సంబందిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

**నెక్కొండ, జులై 2, ప్రభాతవార్త**
మండలంలోని సాయిరెడ్డిరపల్లి, రెడ్లవాడ గ్రామాలను బుదవారం జిల్లా కలెక్టర్ డా.సత్యశాదర ఆకస్మికంగా సందర్శించి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై నాణ్యతను మేస్త్రీలతో మాట్లాడి సామాగ్రి ఎలా వాడుతున్నారు. నాణ్యత పరిమాణాన్ని పాటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మెస్త్రీలకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం రెడ్లవాడ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి బోధన, ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సాయిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పిల్లల విద్య బోధన, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. రెడ్లవాడ ప్రభుత్వ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని సందర్శించి మందుల నిల్వ వైద్య సిబ్బంది, హాజరు, రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. రెడ్లవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతులలతో మాట్లాడారు. యూరియా కోసం ఆందోళన చెందకూడదని రైతులు సమయాఉసారం పంట దశలను బట్టి యూరియా కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ సందర్భనలో జడ్పిసీఈవో రామ్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, హౌసింగ్ పీడీ గఫతి, నెక్కొండ తహసీల్దార్ రాజ్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకముగా వ్యవహరించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

*వరంగల్ క్రైం జులై 2 ప్రభాతవార్త*

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాద పూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ కు తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన



వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాద పూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందిని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రమాతగా భద్రకాళి అమ్మవారు

**7వ రోజుకు చేరుకున్న**

**భద్రకాళి శాకాంబరీ ఉత్సవాలు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాచంని వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్స వములు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్స వ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి "ఉగ్రా మాత" నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని "శివదూతీమాత" గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఏ తిథికి ఏ దేవత అధిదేవతో ఆ దేవతను ఆరాధించడం వల్ల ఆ రోజంతా శుభప్రదమోతుందని జ్యోతిశ్శాస్త్రం చెప్పడం వల్ల భక్తులందరికీ ఈ రోజు శుభప్రదం కావాలని



ఆలయంలో అర్చకులు ముందుగా సూర్యోపాసన చేశారు. దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి సప్తమి తిథికి అధిదేవత ఉగ్రామాత, ఈమెను ఉగ్రతారా అని కూడా అంటారు. ఈమెయే శ్రీరాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయి. ఈమెను ఉపాసించిన వారికి సామ్రాజ్యైశ్వర్యము, శత్రువిజయము, కలుగుతాయి. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి సప్తమికి అధిదేవత శివదూతి అమ్మవారు. అమ్మవారి జ్ఞానశక్తిని శివదూతిమాతగా అలంకరించి ఆరాధించారు. అమ్మవారు రాక్షసులను పాతాళానికి వెళ్ళిపోయి జీవించమని తనమాటగా చెప్పమని శంకరుని శుంభాసురుని దగ్గరికి దూతగా పంపుతుంది. అప్పటి నుండి అమ్మవారిని శివదూతిగా శాస్త్రాలు కీర్తించాయి. శివదూతి అమ్మవారిని సేవించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారాలన్నీ చక్కబడతాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు వర్షం కురుస్తున్నాకూడా భక్తులు దేవాలయమునకు అధిక సంఖ్యలో వచ్చారు. దేవాలయమును సందర్శించిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, శ్రీమతి గాండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, ఆలయ ఈఓ శ్రీమతి శేషుభారతి తదితరులు పర్యవేక్షి ంచారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి ఫలితం తప్పక దక్కుతుందని, రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించి వరంగల్ జిల్లాలో పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని, ప్రజ సమస్యల పై నిరంతరం కృషి చేయాలని సూచించారు.

## నేత్రదానంఅందరికీ ఆదర్శం

**"దొంతుల మోహన్ "తాను లేకున్నా... మరొకరి కళ్ళల్లో వెలుగు**

*వరంగల్ బ్యూరో జూలై 2 ప్రభాత వార్త:*



తాను లోకాన్ని వీడినా... మరొకరికి దృష్టిని ప్రసరింపచేసిన ధన్యజీవి.. వరంగల్ ఓ సిటీ వాస్తవ్యులైన దొంతుల మోహన్ (55) మంగళవారం రాత్రి మరణించినారు. సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి భార్య పద్మప్రియ, కుమార్తెలు మోనిక, లిఖిత, అల్లుళ్ల అయితా వంశీకృష్ణ, బచ్చు వంశీకృష్ణ తదితరులు , దొంతుల మోహన్ నేత్రదానానికి సమ్మతించినారు.ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ , హైదరాబాద్ వారి టెక్నీషియన్ రాజు, దొంతుల మోహన్ నేత్రాలను సేకరించినారు.దొంతుల మోహన్ తమ నేత్రదానంతో, బంధుమిత్రులకు, తోటివారికి స్ఫూర్తిదాయకంగా నిలిచినారు.

## ఈనెల 7న కేయూకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాక

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 2 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయానికి ఈనెల 7వ తేదీ (సోమవారం) 23వ స్నాతకోత్సవంను పురస్కరించుకొని, విశ్వవిద్యాలయ చాన్సలర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జీష్ను దేవవర్మ ను బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించినట్లు



కేయూ వైస్ చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మొత్తం స్నాతకోత్సవ నిర్వహణ, సమయం, గోల్డ్ మెడల్స్ వివరాలు, పీహెచ్‌డీ కి సంబందించిన గణాంకాలు వివరించినట్టు, చాన్సలర్ తమ యొక్క సమ్మతి తెలియచేసినట్టు తెలిపారు. వైస్ చాన్సలర్ వెంట పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య పి.మల్లారెడ్డి ఉన్నారు.




## వర్షాకాలం అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాగరాజు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే నాగరాజు అన్నారు. నగరంలోకాలనీ లలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా పరిధి 3 వ డివిజన్ పైడిపల్లి కొత్తగూడెం లోని ఎస్ సి,బి సి కాలనీ లలో వర్షపు నీరు తమ ఇళ్లలోకి చేరుతుందని స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన శాసనసభ్యులు మేయర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ జన్ను షిభారాణి అనిల్ కుమార్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంతోష్ బాబు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ చార్టెడ్ అకౌంటెంట్స్ ను సన్మానించిన రోటరీ క్లబ్ సభ్యులు

*వరంగల్ బ్యూరో ప్రభాతవా జులై 2*



డాక్టర్స్ డే చార్టెడ్ అకౌంటెంట్ డే పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఎంజిఎం సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ తో పాటు డాక్టర్లను చార్టెడ్ అకౌంటెంట్స్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్లు ప్రజల ప్రాణాలను కాపాడే దైవ స్వరూపులని అధ్యక్షుడు మడారి గణేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి పొన్న హరినాథ్ అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ కోశాధికారి బి కుమారస్వామి రోటరీయన్స్ జూలూరు కృష్ణమూర్తి కిరణ్ కుమార్ల తో కలిసి డాక్టర్ శరత్ మ్యాక్స్ విజన్ హాస్పిటల్, ఈ ఎన్ టి సర్జన్స్ డాక్టర్ రమేష్ కుమార్ డాక్టర్ ఏకనాదం ఈ ఎన్ టి, డాక్టర్ పి శ్రీనివాస్ బాలాజీ నర్సింగ్ హోమ్ డాక్టర్ శివ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వరలక్ష్మి ్మ ఎండి డిజిఓ,డాక్టర్ పొన్న దశరథం, చార్టెడ్ అకౌంటెంట్స్ భగవాన్ దాస్ మాంతాని, తోట శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు. డాక్టర్స్ డే పురస్కరించుకుని నగరంలోని 17 మంది డాక్టర్లను ఇద్దరూ చార్టెడ్ అకౌంట్లను సన్మానించామని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

## వీరభద్రుని సన్నిధిలో హరితహారం

*భీమదేవరపల్లి జూలై 2 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర ఆలయంలో హరితహార కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రోజున దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆలయ ఈవో కిషన్ రావు ఆలయ ప్రాంగణంలో ఔషధ, పండ్ల, పుష్ప ఐదు రకాలమొక్కలైన జనమ, నేరేడు ,వేప,తంగేడు, కానుగా, నాటడం జరిగింది. ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల చేరిక నమోదును పెంచాలి

**- ఇంటర్ తరగతుల నిర్వహణ పటిష్టం చేయాలి**
**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*నర్మెట, జూలై 2 ప్రభాతవార్త :*

ఇంటర్ తరగతుల నిర్వహణను పటిష్టంగా చేపట్టాలని, అదేవిధంగా విద్యార్థినుల చేరిక నమోదును పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ నర్మెట్ట మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ఇంటర్ అడ్మిషన్లను , నమోదును అడిగి తెలుసుకున్నారు. మెనూ నిర్వహణ, స్నాక్స్



పరిశీలించిన అనంతరం, స్టోర్ రూమ్ ను సందర్శించి , వస్తు సామగ్రి పరిశీలించారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన వాటర్ హీటర్ వినియోగాన్ని పరిశీలించారు. కొత్తగా చేరిన విద్యార్థులతో మాట్లాడి కె.జి.బి.వి.పై అవగాహన కల్పించారు. మెరుగైన వసతులపై ప్రేరణ ఇచ్చి నిర్వహణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేజీబీవీ నిర్వహణ పటిష్టంగా చేపట్టాలన్నారు. భోజనం నాణ్యతగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల నమోదుశాతాన్ని పెంచాలన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది అందు బాటులో ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి గౌసియా బేగం, ఎం.ఈ.ఓ.ఐలయ్య, ఎంపిడిఓ అరవింద్ చౌదరి, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి, రజిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, జూలై 2 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ బాలుర కళాశాలలో పనిచేసేందుకుగాను ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ, గణితం జూనియర్ లెక్చరర్ల ఉద్యోగానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.విక్రమ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్ట్‌లో 50శాతం మార్కులతో పీజీ పూర్తిచేసి బీఎడ్ అర్హత కలిగి 44సంవత్సరాల వయసులోపు ఉన్నవారు, బోధనలో మూడుసంవత్సరాల అనుభవం కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు జనగామ జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్హతలు, నియమ నిబంధనలకు సంబంధించిన వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం, జనగామ లో సంప్రదించాలన్నారు. దరఖాస్తులను ఈనెల 3వ తేదీనుంచి 5వ తేదీ సాయంత్రం 4.30గంటలలోపు నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూం నెంబర్ ఎఫ్-25లోని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు 9951933034 / 9059679793 / 9346951278 నంబర్లలో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్‌గన్ ఏర్పాటు



*రఘునాథపల్లి, జూలై 2 ప్రభాతవార్త :*

వరంగల్- హైదరాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్‌గన్ ఏర్పాటు చేసినట్లు జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ స్పీడ్ గన్ తో వాహనాల వేగం తెలుసుకోవచ్చని, అదేవిధంగా అతివేగంగావెళ్లే వాహనాలకు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి నిత్యావసర సరుకులు అందచేత



*నర్మెట, జూలై 2 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రానికి చెందిన ప్రజ్ఞాపురం సాయమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడి ద్వారా అందించిన బియ్యం సరుకులను నర్మెట కాంగ్రెస్‌పార్టీ టౌన్ అధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అందజేశారు. పరామర్శించిన వారిలో అంజయ్య, కనకయ్య, శ్రీను, యాదగిరి, సంపత్, కరుణాకరు, మల్లయ్య, భాస్కరు, నరహరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.



*మఠంపల్లి. జులై 02 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజాపేటలో బేకరీలపై కేసు నమోదు

*రాజాపేట, జులై 2 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలోని బేకరీలపై బుధవారం పోలీసులు కేసులు నమోదు చేశారు. రాజపేట లోని ఎస్ఎల్ వి బెంగులూరి అయ్యంగారి బేకరీ, బెంగులూరి బేకరీ లో హానికర కెమికల్స్ తో ఆహార పదార్థాలను తయారు చేసి ప్రజలకి అమ్ముతున్నారనే సమాచారం మేరకు రాజాపేట సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. అనిల్ కుమార్ బేకరీ లో రైడ్ చేసి చూడగా కొన్ని హానికర కెమికల్స్ ని పట్టుబడగా బేకరీ యజమానుల పైన కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు

## విద్యుత్ ఘాతంతో యువకుని మృతి

*కోదాడ, జులై 2, ప్రభాతవార్త:*

బుధవారం ఉదయం వాకింగ్ కొరకై వెళ్లి ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలో పద్మావతి నగర్ లో చోటుచేసుకుంది. ్టణంలోని ఎమ్మెస్ కళాశాల వెనుక నివాసం ఉంటున్న షేక్. సల్మాన్ (23) ఉదయం ఉత్తం పద్మావతి నగర్ ఎదురుగా సర్వీస్ రోడ్డు వెంబడి వాకింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న ట్రాన్స్ఫారంకు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు.

# జనగామ వార్త

## వైభవంగా గోరంటాకు పండుగ



*జనగామ కల్చరల్, జూలై 2 ప్రభాతవార్త :*

ఆషాడ మాసం పండుగ సందర్భంగా జిల్లా కేంద్రం జనగామ లోని దుర్గానగర్ కాలనీలో కౌండిన్య క్వీన్స్ మహిళా మండలి ఆధ్వర్యంలో



గోరింటాకు పండుగ బుధవారం వైభవంగా నిర్వహించారు. సభ్యులందరూ నిర్దేశిత కాలంలో సమావేశమై అమ్మవారి విగ్రహానికి అలంకరణ చేసిన అనంతరం వరుసగా అందరూ గోరంటాకు పెట్టుకొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి సంబంధించిన భక్తి పాటలు తరించారు. ఈ వేడుకలో దూడల శోభారాణి కన్నా స్రవంతి కుర్రముల మాధవి, గోపగోని జ్యోతి, బిక్కిమంగా, వి. విజయ, దూసరి కవిత, బైరగోని సుజాత, మేకపోతుల హేమలత, బైరగోని నిర్మల, గునిగంటి వెన్నెల, శ్రీరాం సంధ్య, దుదుక లహరి, దూడల సవిత, నాసగోని కవిత, కొయ్యడ ఉమా, కన్న సత్యమ్మ, తాళ్ళపెల్లి హరిత తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం



*నర్మెట, జూలై 2 ప్రభాతవార్త :*

మిత్రుడు అనారోగ్యంతో మరణించగా తోటి స్నేహితులు మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించి పరామర్శించారు. నర్మెట మండలం హన్మంతాపురం గ్రామానికి చెందిన రాయారపు రామచంద్రం అనారోగ్యంతో ఇటీవల మరణించారు. కాగా, 1989 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా ఆర్థికసాయం అందించి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో విమర్ శ్రీనివాస్‌రెడ్డి, చితగిన్ సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ కాలువ నిర్మాణం చేయాలని ఎమ్మెల్యేకి వినతి

నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీలోని 20వ డివిజన్‌లో చుక్క కనుకయ్య ఇంటి వద్ద నుండి గిరగాని మల్లయ్య ఇంటి వరకు సైడ్ కాలువ నిర్మాణం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మాజీ ఎంపీటీసీ రామగోని సౌందర్య సుధాకర్ గౌడ్ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సౌందర్య మాట్లాడుతూ సైడ్ కాలువ ధ్వంసం కావడం వల్ల ఇండ్లలోని మురికి నీరు ప్రవహించడం జరుగుతుందన్నారు. దీంతో దుర్గంధం కావడం, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ప్రజలు రోగాలబారిన పడుతున్నారన్నారు. ప్రజల బాధ గుర్తించి దయామయులైన ఎమ్మెల్యే సైడ్ కాలువ నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని అలాగే మిషన్ భగీరథ శాంతి నగర్ వాటర్ ట్యాంక్ నుండి మంచినీటి సరఫరా చేయాలని సౌందర్య సుధాకర్ రెడ్డి కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు సౌందర్య సుధాకర్ గౌడ్ తెలిపారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ఆవరణంలో బురదలో కూర్చొని నిరసన తెలియాజేశారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ పరిధిలో ద్వారకపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించేందుకు నర్సంపేట డివిజన్ పరిధిలోని నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ, చెన్నారావుపేట, పాకాల కొత్తగూడం, గూడూరు మండలాల నుండి నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందేందుకు వస్తున్న తరుణంలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొంది అన్నారు. ముఖ్యంగా వర్షాకాలం సమయంలో విద్యార్థులు తరగతి గదిలో క్లాసులు నిర్వహిస్తున్న సమయంలో కళాశాల భవనం పాతది కావడంతో విద్యార్థులపై పెచ్చులు పడుతున్న సందర్భాలు అనేకమని తెలిపారు. కావున జిల్లా కలెక్టర్ స్పందించి కళాశాల నూతన భవన నిర్మాణానికి కృషి చేయవలసిందిగా కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, వినయ్, రాము, రఘు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరచాలి

నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నర్సంపేట కార్య వర్గం ఆధ్వర్యంలో ఆర్‌డిఓ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగు పరచాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముక రవి మాట్లాడుతూ పాఠశాలలు పాఠశాలలు ప్రారంభమైనప్పటికి మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం జిల్లా యాంత్రాంగం అశ్రద్ధ వహించిందని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలో త్రాగునీటి సమస్య మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని మరుగుదొడ్లు శుభ్రపరచడానికి కార్మికులు లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారి విద్యార్థులు ముఖ్యంగా మహిళా విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. శాశ్వత త్రాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆట వస్తువులు లేక విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదగలేక పోతున్నారన్నారు. ఈ సందర్భంగా గుర్తు చేశారు తక్షణం జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ బోనాల పండుగ

-మండల కేంద్రంలో భక్తజనసందోహం

నల్లబెల్లి, జులై 2, ప్రభాతవార్త



ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి బోనాల పండుగ బుధవారం మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ముందుగా ముదిరాజ్ కులబందవులు మండల కేంద్రంలోని గ్రామదేవతలకు స్థానిక అంజనేయస్వామికి సీతరామచంద్రస్వామి ఆలయంలో, రాజరాజేశ్వరస్వామి ఆలయంలో, నాగేంద్రస్వామి ఆలయంలో పోచమ్మతల్లి ఆలయంలో జలాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు పాండవుల రాంబాబు అధ్యక్షతన మహిళలు పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామ దేవతలను దర్శించుకున్న అనంతరం మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తులు బోనాలతో పురవీదులలో భారీ ప్రదర్శన నిర్వహించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని అందరికి సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ నృత్యాలు చేయడంతో పాటు అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు దామ సాంబయ్య, స్థానిక కుల పెద్ద రావుల రవి, గ్రామ కార్యదర్శి జక్కుల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు పిట్టల ప్రవీన, కోశాధికారి గుండాల కుమారస్వామి, వివిధ గ్రామాల ముదిరాజ్ కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, జులై 2, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్య వంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుదవారం గర్భిణీస్త్రీలకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం మందులు, పారితోషకం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు పగిలిని పెంకులు, సీసాలు, కొబ్బరిచిప్పలు, టూరు ముక్కలు ఉంచుకోవద్దన్నారు. మన ఇంటిచుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. పృధ్వీరాజ్, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

## శానిటేషన్‌పై అసహనం వ్యక్తం చేసిన బీపీవో

-కార్యదర్శి పనితీరుపట్ల అసంతృప్తి

నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త



మండలంలోని రాజుపేట గ్రామంలో పారిశుద్ధ్య నిర్మూళన అస్థవ్యస్థంగా ఉండటంపై బీపీవో కల్పన బుదవారం గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట గ్రామంలో అన్ని వార్డులు కలియతిరిగి శానిటేషన్ అస్థవ్యస్థంగా ఉందని పంచాయతీ కార్యదర్శి సాయిపై మండిపడ్డారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి రికార్డులు తనిఖీ చేశారు. రికార్డులు సరిగా లేనందున అసహనం వ్యక్తం చేసిన బీపీవో జిల్లా కార్యాలయానికి రికార్డులు తెచ్చి పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆమెతో పాటు ఎంపివో రామ్మోహన్ ఉన్నారు.

## బొజ్జనాయక్‌తండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులుగా భూక్య లక్‌పతి

నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో లక్కీడ్రా ద్వారా బొజ్జనాయక్‌తండా గ్రామ పార్టీ అధ్యక్షుడుగా భూక్య లక్‌పతి ఎన్నిక కావడం జరిగిందని ఉపాధ్యక్షుడుగా డప్పు కిషన్‌ని ఎన్నుకోవడం జరిగిందని భూక్య లక్‌పతి మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి గ్రామ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని నాకు సహకరించిన ఎమ్మెల్యేకు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రోగ్రాంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మండల ఇంచార్జి కత్తి కిరణ్, పిఏసిఎస్ చైర్మన్ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ జగన్, పార్వతమ్మ, భూక్య సారయ్య భూక్య బద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాషాడ నక్షత్రంలో పడిపూజ

నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త

శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాయలంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఉత్తరాషాడ నక్షత్రంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుక పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వంగేటి గోవర్ధన్ పద్మావతి కిరణ్ దీప్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నార. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, సైఫా సురేష్, దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల్ల వీరలింగం, దోమకుంట్ల సదానందం, వంగేటి రవీందర్, భూపతి లక్ష్మినారాయణ, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావ్, మల్యాల రాజు, దొడ్డ వేణు, ఆలయ కమిటి, గురుస్వాములు, అర్చకులు పాల్గొన్నారు.






# చెంచుపల్లి దారి గుంతలమయం

### పట్టించుకునే నాధుడే

### కరవయ్యాడని గిరివాసుల ఆవేదన

*రేగొండ, జూలై 2, ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న చెంచుపల్లికి వెళ్లాలంటే దారి కరువైంది. రహదారి గుంతల మయంగా మారడంతో పల్లెవాసుల ప్రయాణం నరకాప్రాయంగా మారింది. కనీసం కాలినడకన కూడా ప్రయాణం కొనసాగలేని పరిస్థితి. అయినప్పటికీ గిరివాసులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెన్నాపురం శివారు చెంచుపల్లికి గత 15 సంవత్సరాల క్రితం డిబిఎం 38 కెనాల్ పక్క నుండి రహదారి నిర్మించారు. అప్పటి ప్రభుత్వ బీటి రోడ్డు నిర్మించింది. కానీ కాంట్రాక్టర్ నిరక్ష ్యం మూలంగా కొద్ది కాలానికి బీటీ రోడ్డు గుంతల మయంగా మారింది. చెంచుపల్లిలో తెలంగాణ మొట్టమొదటి స్పీకర్ మధుసూదనాచారి హయాంలో వ్యవసాయ గోడౌను నిర్మించారు. గోడౌనుకు నిత్యం లారీలు అధికలోడుతో వెళ్లడం వల్ల పూర్తిగా రోడ్డు ధ్వంసం అయింది. వర్షానికి గుంతల్లో నీళ్లు చేరి నడవలేని పరిస్థితి దాపురించింది. కనీసం కాలినడకన కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని చెంచు పల్లె వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీగా కొనసాగుతున్న అభివృద్ధికి ఆమడ దూరంలో చెంచుపల్లి ఉందని చెంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎవరు మమ్మల్ని పట్టించుకోవడంలేదని ఆందోళన చెందుతున్నారు. వెంటనే రేగొండ నుండి చెంచుపల్లి వరకు బీటీ రోడ్డును నిర్మించాలని చెంచులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పెండింగ్ పనులను వేగవంతంగా చేపట్టాలి

*భూపాలపల్లి, జూలై 02, ప్రభాతవార్త*



హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఈ ఎన్ సీ కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ఈ ఎన్ సీ కనకరత్నం, ఎస్ఈ చక్రవర్తి, ఈఈ వెంకటేశ్వర్లు, పలువురు డీఈ లు, ఏఈ లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంలో భూపాలపల్లి నియోజకర్గంలో పలు గ్రామాలల్లో జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనులు, పెండింగ్ పనుల పురోగతి, త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన గుత్తేదారులతో నాణ్యతతో పూర్తి చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. రంగాపురం రేపాకపల్లి గ్రామాల మధ్య కొత్తగా హైలెవల్ వంతెన అవసరం ఉందని ఎమ్మెల్యే ఈ ఎన్ సీ కి సూచించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని ఈఈ ని కోరారు. వెలుతుర్లపల్లి నుండి గుర్రంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. భూపాలపల్లిలో పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంతో పాటు రేగొండలో సబ్ డివిజన్ కార్యాలయం మంజూరు చేయాలన్నారు.

## గంజాయి రవాణా దారుల అరెస్ట్

*భూపాలపల్లి, జూలై 02, ప్రభాతవార్త*



నిషేధిత గంజాయి అక్రమ రవాణా, అమ్మకానికి పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులపై భూపాలపల్లి పోలీస్, భూపాలపల్లి టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా తనిఖీ నిర్వహించి, నలుగురు నిందితులను స్వర్ణ కౌంటీ వెంచర్, బాంబులగడ్డ శివారులో పట్టుకున్నారు. ఒక వ్యక్తి పరారయ్యాడు.నిందితుల వివరాలు:1) దేవర కిషోర్ ﬂ/ó ఎల్ల స్వామి. 2) కీసర పవన్ ﬂ/ó శ్రీనివాస్, 3) తుటి విజయ్ ﬂ/ó రవికుమార్, 4) సాయి ప్రకాష్ ﬂ/ó వెంకటేశ్వర్లు, 5) మోకిడి అజయ్(పరారీ లో ఉన్నాడు). నిందితుల వద్ద 3 కిలోల 135 గ్రాముల గంజాయి, 4 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నాము. వీరి వద్ద గల గంజాయి విలువ సుమారు రూ. 1.56 లక్షలు.విచారణలో నిందితులు ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి భూపాలపల్లి పరిసరాల్లో అమ్మే యత్నం చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. ఈ ఘటనపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినామని, అలాగే గంజాయి మరియు ఇతర నిషేదిత పదార్థాలు వాడిన, విక్రయించిన వారి మీద చర్యలు తీసుకుంటామని , ఎవరికైనా గంజాయి సంబందిత సమాచారం తెలిస్తే తెలపగలరు అని భూపాలపల్లి పట్టణ ఇన్స్పెక్టర్ డి. నరేశ్ కుమార్ తెలిపినారు. ఈ సమావేశంలో ఎస్ఐ సాంబమూర్తి పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

*భూపాలపల్లి, జూలై 02, ప్రభాతవార్త*



సైబర్ జాగృతి దివస్ సందర్భంగా భూపాలపల్లి పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై సాంబమూర్తి ఆధ్వర్యంలో ఎస్ ఎన్ పి ఎస్ సెక్యూరిటీ సిబ్బందికి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు వివిధ రూపాలలో మోసాలు చేస్తున్నారని, పి ఎం కిసాన్ యోజన ఏపీకే ఫైల్ పంపడం ద్వారా డబ్బులు కొల్లగొడుతున్నారని, మీ షో మరియు పార్ట్ టైం జాబ్ ల ద్వారా మోసగిస్తున్నారని, ఫేక్ డిపి ల ద్వారా డిజిటల్ అరెస్టు అను పేరుతో డబ్బులు డిమాండ్ చేసి మోసగిస్తున్నారని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తెలిపారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని తెలియజేశారు.

## సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలి

*భూపాలపల్లి, జూలై 02, ప్రభాతవార్త*



ఈ నెల 9న జరిగే సార్వత్రిక జాతీయ సమ్మెలో పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పాల్గొనాలనిఈ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఎం రాయమల్లు, చంద్రగిరి శంకర్ కోరారు. మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రవేట్ పరం చేస్తున్నారని, అంబానీ, ఆదాని వంటి బడ వ్యాపారవేత్తలకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగిస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా .బొగ్గు పరిశ్రమలు. అడివిలో ఉన్న అపార ఖనిజ సంపాదను అప్పగించేందుకు ప్రయత్నిస్తుదని ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కొడ్ ల ను తీసుకు వస్తుందని బొగ్గు పరిశ్రమరక్షణకోసం సింగరేణి బొగ్గు గనులను కాపాడుకునేందుకు జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు. పరిశ్రమల రక్షణకోసం, ఉద్యోగ భద్రతకోసం,అసంఘటిత కార్మికులకు నెలకు 26వేల రూపాయల వేతనం చెల్లించాలని, లేదా పర్మనెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమానవేతనాలు చెల్లించాలని, కార్మికులకు సొంతింటి కల సాకారం చేయాలని కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని. విజిలెన్స్ లో ఉన్న మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లాభాల వాటా 40 శాతం వెంటనే కార్మికులకు ఇవ్వాలని. ఓసిపిలను రద్దుచేసి, బొగ్గు బావులను నిర్మించాలని ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ జులై 9న. జరగబోయే సార్వత్రిక సమ్మెను సింగరేణి కార్మికులు, ప్రభుత్వ రంగ పరిశ్రమ కార్మికులు. వ్యాపారస్తులు, చిరు వ్యాపారస్తులు ఎవరికి వారే స్వచ్ఛందంగా, అన్ని వర్గాల ప్రజలు దేశవ్యాప్తంగా మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు. కలే పెల్లి శంకర్ శివ దర్శన్. శంకర్. రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ సెంటర్ కు ఉపకరణాలు అందజేత

*రేగొండ జూలై 2, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడిన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కు ఎక్సెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపకరణాలను అందజేశారు. రేగొండ పీహెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ హిమా బిందూ సబ్ సెంటర్ కు ఉపకరణాలు అందజేయాలని కోరడంతో ఎక్స్ఎల్ అసోసియేషన్ వారు బుధవారం టేబుల్స్, చైర్స్, బెంచీలు, వాటర్ డిస్పెన్సర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎక్సెల్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టంగూరు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం, విద్యకు సంబంధించిన ఎలాంటి సహాయాలైన చేయడానికి ఎప్పుడూ మేము ముందుంటామని అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు గుండాల శంకర్ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజా సంక్షేమం కోసం నిర్మించిన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కు మెడికల్ ఆఫీసర్ అడిగిన ఉపకరణాలను అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెండు లక్షల విలువ చేసే ఉపకరణాలను అందించిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తుల్జారాణి, ఏఎన్ఎం యాదలక్ష్మి ్మ, ఆశా వర్కర్లు ఎండి హసీనా, మైస రజిత, సాధనపెల్లి స్వప్న, కూరాకుల సుభద్ర, కోడెపాక కోమల, ఇందిరా దేవి, పవిత్ర, జరీనా తదితరులు పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా సీఎం పిఎఫ్ సేవలు

*భూపాలపల్లి, జూలై 02, ప్రభాతవార్త*

జాప్యం లేకుండా సీఎంపీఎఫ్ సేవలు జాప్యం లేకుండా సీఎం పిఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి అన్నారు. భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం పిఎఫ్ మరియు పెన్షన్ కి సంబండిచిన లావాదేవిలు అన్నీ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్టు తెలిపారు.అలాగే కొత్తగా సీఎం పిఎఫ్ మరియు పెన్షన్ కి సంబండిచిన క్లైమ్స్ ని త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాజ్ అనే పద్దతిని తీసుకురావడం జరిగినదని తెలిపారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీఎం పిఎఫ్ మరియు పెన్షన్ కి సంబండిచిన క్లైమ్స్ను సెటిల్ చేస్తున్నామని తెలిపారు . మధ్యవర్తులు ప్రమయం లేకుండా సీఎం పిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చు అని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సంద్నర్భగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రయాజ్ ద్వారా సీఎం పి ఎఫ్ మరియు పెన్షన్ కి సంబండిచిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తు చర్యలు తీసుకుంటున్న సీఎం పిఎఫ్ అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ సమావేశంలో సిఎంపిఎఫ్ కమిషనర్ గోవర్ధన్, ఏజిఎం సివిల్ వి.రవికుమార్, డీజీఎం ఫైనాన్స్ సిజే. సురేఖ, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సీఎం పిఎఫ్ రీజినల్ ఆఫీసు సిబ్బంది, ఇతర పర్సనల్ అధికారులు, అన్నీ గనుల సంక్షేమ అధికారులు, మరియు క్లరీకల్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఈ నెల 4న ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హైద్రాబాద్ సమావేశానికి రానున్న నేపథ్యంలో బుధవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్, జిల్లా డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయిలు పాల్గొనగా ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ హైద్రాబాద్‌లో



జరిగే సభకు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని అందుకు ఆయా నియోజకవర్గాల ఇంచార్జ్‌లు బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15నెలల్లోనే గత ప్రభుత్వం చేసిన అభివృద్ధికి 10రెట్ల అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషిచేయాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ నాయకులంతా జూలై4న జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, స్వర్ణకుమారి, సీతారాం, మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, సత్యమనోరమ, గుగులోతు వెంకట్‌నాయక్, శంతన్ రామరాజు, మల్లయ్య, వీరభద్రం, విజయ, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేబర్‌కోడ్‌లను రద్దు పరుచాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై2,ప్రభాతవార్త:




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు పరుచాలని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పెరుమాళ్ల జగన్నాథం భవన్‌లో ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ముందుగా సిగాచి పరిశ్రమలో మృతిచెందిన కార్మికులకు సంతాపం తెలిపి మౌనం పాటించారు. పాలకులు, పెట్టుబడి దారుల లాభాల కోసం పదేపదే కార్మిక చట్టాలను సవరించడం వల్లనే కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, సరైన తనిఖీలు చేయకపోవడం వల్లనే ఇంతటి దుర్ఘటన జరిగిందని అన్నారు. లేబర్‌కోడ్‌లను రద్దుచేసి కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కుమ్మరికుంట్ల నాగన్న, దుండి వీరన్న, సమ్మెట రాజమౌళి, దార స్నేహబిందు, వాసం దుర్గారావు, దాసరి మల్లేశం, జల్లె జయరాజు, పురుషోత్తం, బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు

మహబూబాబాద్ టౌన్,జూలై2,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కాట భాస్కర్ అన్నారు. బుధవారం 13వ వార్డులోని స్థానిక రామచంద్రాపురం కాలనీలో కుక్కమూడి సుష్మాగారి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుపోసి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విడుతల వారిగా అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు త్వరలోనే రూ.2500ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రేఖ చంద్రయ్య, బొల్ల మల్లారెడ్డి, అజయ్, రాజు, కృష్ణ, కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోషల్‌మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,జూలై2,ప్రభాతవార్త:



విద్యార్థిని విద్యార్థులు సోషల్‌మీడియాలో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లాకేంద్రంలోని స్థానిక మహర్షి స్కూల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సిఐ మాట్లాడుతూ విద్యార్థుల తమ వ్యక్తిగత ఫొటోలను సోషల్‌మీడియాలో పోస్ట్‌చేయవద్దన్నారు. ఫోన్‌వాడకాన్ని తగ్గించి చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్‌కాల్స్ లిఫ్ట్‌చేయవద్దని, సైబర్ బారిన పడకుండా సోషల్‌మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే

**-చెరువును తలపిస్తున్న రోడ్డు**

చిన్నగూడూరు,జూలై2,ప్రభాతవార్త:



వర్షాకాలం సీజన్ వేళ చిన్నచిన్న జల్లులకే చిన్నగూడూరు ప్రధాన రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. చిన్నగూడూరు మండలకేంద్రంలోని ప్రధాన వీధి దాశరథి ప్రాంగాణం నుండి గ్రంథాలయం వరకు గ్రామస్థులు, విద్యార్థులు వెళ్లాలంటే నీటితో నిండి రోడ్డుతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. ఎక్కడ కాలు పెడితే ఏం జరుగుతుందోనని భయంతో ప్రజలకు బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సి వస్తుందని ప్రజలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు సీజనల్ వ్యాధులు ప్రబలుతాయోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వెంటనే సంబందిత గ్రామపంచాయతీ అధికారులు ప్రధాన వీధిలో నీటి నిల్వలేకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.




## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కళ్లలో ఆనందం

**-కాంగ్రెస్ నాయకులు సంపత్‌యాదవ్**

బయ్యారం,జూలై2,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పేదల కళ్లలో ఆనందం కనిపిస్తుందని కాంగ్రెస్ నాయకులు వీరబోయిన సంపత్‌యాదవ్, కవితలు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని గంగబజార్‌లోని ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లను సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2లక్షల రుణమాఫి, రూ.500లకే గ్యాస్‌సబ్సిడీ, ఉచిత కరెంట్, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ.10లక్షలు, సన్నవడ్లకు రూ.500బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డులు లాంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకెళ్లే వీలుంటుందని అన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి

**-యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మండ నాగరాజు**

బయ్యారం,జూలై2,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్‌పార్టీ మండల యూత్ అధ్యక్షులు మండ నాగరాజు కాంగ్రెస్ యువ నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం వారు మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పిటీసీలు, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ఎలా సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి మద్దతు పలికి వారిని గెలిపించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతుభరోసా అమలు చేసిందని, రూ.12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తుందని, 55లక్షల ఇళ్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ.4వేల కోట్లు ఖర్చుపెడుతున్నట్లు తెలిపారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## సిగాచి ప్రమాధ కుటుంబ సభ్యులను ఆదుకోవాలి

**-గుగులోతు కిషన్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,జూలై2,ప్రభాతవార్త:



సంగారెడ్డి జిల్లా పాశమైలారం రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాధంలో మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రమాధంలో మరణించిన వారందరూ నిరుపేద శ్రామికులేనని మరణించిన వారి ఒక్కో కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గాయాలపాలైన వారికి నాణ్యమైన వైద్యసేవలు అందించి వారికి రూ.50లక్షల చొప్పున అందజేయాలన్నారు. యాజమాన్య నిర్లక్ష్యం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని, ముందు జాగ్రత ఉంటే ఇంతటి విషాదం జరుగకపోయేదని అన్నారు. ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేస్తున్నామన్నారు.

# పంట మార్పిడితోనే రైతులకు అధిక ఆదాయం

**- ఆయిల్‌ఫామ్ తోటల సాగును పెంచాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూలై 2 ప్రభాతవార్త :*



రైతులకు అధిక ఆదాయాన్ని వనగూర్చే ఆయిల్‌ఫామ్ సాగును పెంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం కలెక్టరేట్లో ఆయిల్ ఫామ్ విస్తీర్ణం పెంపుపై ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సంబంధిత ఉద్యానవన వ్యవసాయశాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3,500ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగుకు అవకాశం ఉందని



తెలియజేశారు. ముందుగా గుర్తించిన 700ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 2800ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుచేసేందుకు ఉద్యానవన, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా లక్ష్యాలు రూపొందించుకొని ఫలితాలు సాధించాలన్నారు. పంటమార్పిడి విధానం రైతులకు లాభం చేకూరుస్తుందని రైతులకు తెలియజేయాలన్నారు. విత్తనాలు, ఎరువులు కొరత సృష్టించకుండా ఫెర్టిలైజర్స్ షాపులను నిరంతరం తనిఖీ చేయాలన్నారు. ఎరువుల ధరలను, పట్టిక ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. స్టాక్‌ను పరిశీలించాలన్నారు. రిజిస్టర్లను పరిశీలించి, రైతు వివరాలను సెల్‌నెంబర్‌తో సహా నమోదు చేయించాలన్నారు. ఫెర్టిలైజర్స్ తనిఖీ చేసిన ఫోటోలను వాట్సాప్ గ్రూప్‌లో పంపించాలన్నారు. రైతులకు పంట దిగుబడితో అధిక లాభాలను చేకూర్చే ఆయిల్‌ఫామ్ తోటల విస్తీర్ణం పెంచాలని, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఆయిల్‌ఫామ్ తోటలసాగుపై సందేహాలను నివృత్తి పరిచేందుకు రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగుతో రాణిస్తున్న రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. భూగర్భ జలాలను పరిరక్షించేందుకుగాను జిల్లాలోని ప్రతీరైతు వేదికలో సోకు పిట్ తప్పనిసరిగా నిర్మించాలన్నారు. పెండింగ్ కేవైసీ పూర్తి చేయాలని, ఆధార్ అప్డేట్ కూడా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ అధికారి శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి రామారావునాయక్, సహకారశాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ శంకర్, వ్యవసాయశాఖ ఏడీలు, ఏవోలు, ఏఈఓలు, ఆయిల్‌ఫెడ్ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై బాలికలకు అవగాహన

*హసన్ పర్తి, జూలై 2, ప్రభాతవార్త.*



జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ శ్రీ. సన్ ప్రీత్ సింగ్ ।శిలీ ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం 11:30 గంటల నుండి 1:30 గంటల వరకు హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం జె పి బాలికల జూనియర్ కాలేజీలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు గ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని రోడ్డు ప్రమాదాలు, డయల్100, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, లపై వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని పలు అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి. అలాగే స్టూడెంట్స్ తొ గంజాయి, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకుదూరంగ ఉంటామని ప్రతిజ్ఞ చేసినారు . ఈ కార్యక్రమానికి హసన్ పర్తి ఏ ఎస్ ఐ ,కాలేజ్ ప్రిన్సిపల్ ప్రపుల్లదేవి, అధ్యాపక బృందం, బ్లూ కోట్ కానిస్టేబుల్స్ ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏ ఎస్ ఐ శ్రీమతి నాగమణి సభ్యులు, హెచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య కానిస్టేబుల్ పూల్ సింగ్, శ్రీనివాస్, నారాయణ ,విక్రమ్ రాజు, చిరంజీవి, కాలేజ్ అమ్మాయిలు ఇతరులు, మొత్తం 600 మంది పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్ మరియు షీ టీమ్స్ మీద అవగాహన కలిగి ఉండాలి

**సిఐ మచ్చ శివకుమార్**

*జూన్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



బుధవారం సైబర్ జాగృతి దివస్ సందర్భంగా ఎస్ఆర్ జూనియర్ గర్ల్స్ కాలేజ్ నందు సైబర్ క్రైమ్స్ మరియు షీ టీమ్స్ మీద హనుమకొండ పోలీస్ స్టేషన్ సిఐ మచ్చ శివకుమార్ అవగాహన కల్పించడం జరిగింది. కళాశాల వద్ద గాని, బస్టాప్ లో గాని, హాస్టల్ వద్ద కానీ ఎవరైనా పోకిరిలు, ఆకతాయిలు ఇవిటీజింగ్ చేస్తే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే బ్లూ కోర్ట్ పోలీసులు మరియు షీ టీమ్స్ పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు, అదేవిదంగా ఫ్రాడ్ జాబ్ కాల్స్, వాట్సాప్ లింక్స్ , బ్యాంకు ఓటిపిలు, సైబర్ క్రైమ్ మీద అవగాహనా కల్గి ఉండాలని విద్యార్థుల ను కోరారు. విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టి భవిష్యత్తులో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సి ఐ మచ్చ శివకుమార్ విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ శ్రీ మచ్చ శివకుమార్ తో పాటు బ్లూ కోర్ట్ పోలీసులు, షీ టీమ్స్ పోలీసులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మంత్రి వివేక్ ను కలిసిన ఝాన్సీ రెడ్డి

*తొర్రూరు జులై 02 ప్రభాతవార్త*

వాతెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి గడ్డం వివేక్ ను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయ, సాంఘిక సేవలలో వివేక్ కు కలిగిన అనుభవం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై భారీ మెజార్టీతో తన కోడలిని ఎమ్మెల్యేగా గెలిపించినందుకుమంత్రి వివేక్ ఝాన్సీ రెడ్డిని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ శక్తివంచన లేకుండా పనిచేస్తుందని తెలిపారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను వెంటనే అందించాలి

*తొర్రూరు జులై 02 ప్రభాతవార్త*

ప్రైవేట్ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ (బాస్) నిధులను వెంటనే అందించాలని కోరుతూ తొర్రూరుకు చెందిన రాకేష్ ఎనమాల జిల్లా విద్య అధికారి రవీందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ప్రైవేట్ పాఠశాలలకు కొంతమంది విద్యార్థులను ఎంపిక చేసిందని అన్నారు. విద్యాసంస్థలకు నిధులు మంజూరి చేయకపోవడంతో విద్యార్థులపై భారం పడుతుందన్నారు. నిదురు మంజూరు చేయకపోవడంతో అటు విద్యాసంస్థలు ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నిధులు రాకపోవడంతో విద్యార్థులు చదువుకు వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని, విద్యాసంస్థలు అప్పులు చేసి విద్యార్థులకు పెట్టుబడి పెడుతున్నారని కావున నిధులు వచ్చే విధంగా కృషిచేసి విద్యార్థులు, విద్యాసంస్థలకు తగిన న్యాయం చేయాలని కోరారు.

## బిజేపి రాష్ట్ర అధ్యక్షునికి పుష్పగుచ్ఛం అందజేత

*నెల్లికుదురు, జులై 2, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర నూతన భారతీయ జనతాపార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన రామచందర్‌రావును హైద్రాబాద్ తార్నాక స్వగృహంలో మండలంలోని రత్తిరాంతండ మాజీ ఎంపిటీసి, బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్‌లాల్ బుధవారం మర్యాధ పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపి పుషగుచ్చాన్ని అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....విద్యార్ధి దశనుండే విద్యారంగ సమస్యలపై ప్రశ్నించిన నిఖార్సైన బిజేపి నాయకుడు రామచందర్‌రావుకు బిజేపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడంతో సామాన్యులకు సైతం సంతోషిస్తున్నారన్నారు .రామచందర్‌రావుకు రాష్ట్ర అధ్యక్షుని పదవి ఇవ్వడంతో రాష్ట్రంలో బిజేపి బలోపేతం అవుతుందని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజేపి ఆయన ఆద్వర్యంలో తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపి అధికంగా ప్రజాప్రతినిధులు గెలుపొందుతారనేది సత్యం అన్నారు.



## టిడిపి మండల కమిటీ ఎన్నిక చెల్లదు

**పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి పుల్లయ్య**

*గూడూరు, జులై 2, ప్రభాతవార్త*

గూడూరు తెలుగుదేశం పార్టీ మండలశాఖకు నిర్వహించిన కార్యవర్గ ఎన్నిక చెల్లదని, ఆ కమిటీని వెంటనే రద్దు చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య అభ్యంతరం వ్యక్తం చేసారు. గూడూరులో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించిన ములుగు ప్రాంతానికి చెందిన అనంతరెడ్డి ఎవరికి తెలియకుండా ఏకపక్షంగా కమిటీ వేసి ప్రకటించడం హాస్యాస్పదమని అన్నారు. వాస్తవానికి మండల కమిటీ ఎన్నిక కొరకు గత ఆదివారం పార్టీ శ్రేణులు సమావేశమైనప్పటికీ అధ్యక్ష పదవి కొరకు వచ్చిన పోటీ నేపథ్యంలో ఎన్నికను తాత్కాలికంగా వాయిదా వేసి ఆ తర్వాత వచ్చే ఆదివారంనాడు మండల కమిటీ ఎన్నిక జరుపుకుందామని ఎన్నికల పరిశీలకుడు అనంతరెడ్డి చెప్పి వెళ్లిపోయారని, మళ్లీ ఎవరికి తెలియకుండా వాయిదా నిర్ణయానికి భిన్నంగా మంగళవారం రోజు అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నిక చేసినట్లుగా ప్రకటించిన ఇద్దరు వ్యక్తులను మాత్రమే వేరే మండలానికి పిలిపించుకొని మండల కమిటీ ఎన్నికను ప్రకటించారని, ఇది అప్రజాస్వామికమని ఆరోపించారు. ఈ మధ్యకాలంలో టిడిపి నుండి టిఆర్ఎస్ పార్టీకి మారిన ఒక వ్యక్తి మధ్యవర్తిత్వం ద్వారా ఈ ప్రక్రియ చేపట్టారన్నారు. మండలంలోని పార్టీ సభ్యులందరి సమక్షంలో ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా మార్గదర్శకాలకు విరుద్ధంగా కమిటీ ఎన్నిక చేసారని, దానిని పార్టీ పెద్దలకు కూడా తెలియకుండా ప్రకటించారని ఆరోపించారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఈ మండల కమిటీని వెంటనే రద్దు చేయాలని, ముందుగా నిర్ణయించిన విధంగా వచ్చే ఆదివారమే పార్టీ సభ్యులందరి సమక్షంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించాలని బండి పుల్లయ్య డిమాండ్ చేసారు. ఆయన వెంట స్థానిక ఆ పార్టీ నాయకుడు బీరం సాంబారెడ్డి పాల్గొన్నారు.






## చిన్నారిపై కుక్కల దాడి

*గూడూరు, జులై 2, ప్రభాతవార్త*



రోడ్డుపై వెళుతున్న ఓ నాలుగేళ్ల బాలుడిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన బుధవారం గూడూరులో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండల పరిషత్ స్వీపర్‌గా పని చేసే ఆలేటి సమ్మక్క మనుమడు దాసరి రిషి (4) బుధవారం సాయంత్రం రోడ్డుపై ఆడుకుంటున్న సమయంలో రెండు ఊర కుక్కలు ఒక్కసారిగా దాడి చేసాయి. దీంతో కింద పడిపోయిన రిషిపై ఎగబడిన కుక్కలు కరవడంతో బాలుడి నుదురుపై, తల వెనక భాగంలో తీవ్రగాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కుక్కలను తరిమి కొట్టి గాయపడిన రిషిని స్థానిక సిహెచ్‌సికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పట్టణంలో స్వైరవిహారం చేస్తున్న కుక్కల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## టిపిసిసి అధ్యక్షుడికి ఫోటో బహుకరణ

*గూడూరు, జులై 2, ప్రభాతవార్త*

టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ ఆర్ట్ ఫోటో ఫ్రేమ్‌ను బహుకరించారు. ఈమేరకు బుధవారం ఆయన నివాసగృహంలో టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన సతీష్‌గౌడ్ రాష్ట్ర భవితకై అలుపెరుగక శ్రమిస్తున్న సూర్యచంద్రులు అనే క్యాప్షన్‌తో కూడి ఉన్న సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లు కలిసి ఉన్న ఫోటో ఫ్రేమ్‌ను అందజేసారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు ఆయనను అభినందించారు. కాంగ్రెస్ మెంబర్‌షిప్ కాంపైనింగ్‌లో చురుకుగా పాల్గొని సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచినందుకు ప్రశంసించారు. పార్టీకోసం కష్టపడే వారికి ఎప్పటికైనా సముచితస్థానం దక్కుతుందని, ప్రభుత్వ ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిసిసి అధ్యక్షుడు కోరినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు.



## రాంచందర్‌రావు నియామకంతో నూతనోత్తేజం

*గూడూరు, జులై 2, ప్రభాతవార్త*

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్‌రావు నియామకం పార్టీ సాధారణ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపుతుందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ అన్నారు. ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థి ఉద్యమాలతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన రాంచందర్‌రావు బిజెపి సిద్ధాంతాలకు అనుకూలంగా పని చేస్తూ అంచలంచలుగా ఎదిగాడని, రెండు సార్లు ఎమ్మెల్సీగా శాసనమండలిలో ప్రజాగొంతుకగా నిలిచారని అన్నారు. పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉన్న రాంచదర్‌రావు రాష్ట్ర అధ్యక్షుడిగా భాధ్యతలు చేపట్టడం వల్ల రాష్ట్రంలో బిజెపి బూత్ స్థాయి నుండి మరింత బలోపేతం అవుతుందని, తెలంగాణా పోరాట పటిమ కలిగిన వ్యక్తిగా ఆయన సారథ్యంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు. ఆయన ఎన్నికపై బిఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు వంకరటింకరగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. కమిట్మెంట్ కలిగిన వ్యక్తిగా బిజెపి గెలుపే అజెండాగా ఆయన ముందుకు దూసుకుపోతారని సురేందర్ అన్నారు.

## సైబర్ నేరాలపై, డ్రగ్స్ పై విద్యార్థులకు చైల్డ్ అబ్యూస్ అవగాహన

*కొత్తగూడ ఆగస్టు 02 ప్రభాత వార్త*

మండలం లోని పోగుళ్లపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బుధవారం సైబర్ సెక్యూరిటీ, చైల్డ్ అబ్యూస్ మరియు డ్రగ్స్ అంశాల గూర్చి సమావేశానికి ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎన్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పి .కుశ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మొబైల్ లేదా లాప్టాప్ ను వాడే సందర్భంలో చాలా జాగ్రత్తలు పాటించాలని, తెలియని నంబర్ల యొక్క కాల్స్ ను లిఫ్ట్ చేయకూడదని, తెలియని లింకుల యొక్క క్లిక్ చేయకూడదని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే 1930 నంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. అదేవిధంగా మహిళలపట్ల, విద్యార్థులపట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదని, ఒకవేళ ఎవరైనా ప్రవర్తించినట్లయితే ఫోక్సో చట్టం అమలు చేస్తామని తెలిపారు. ఏ విధంగా యువత విద్యార్థులు డ్రగ్స్ బారినపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా వారి జీవితాలను బాగుపరచుకోవాలని ఆ క్రమంలో దేశాభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. సుమన్, డి. సుధాకర్ ఎండి. పాషామియా వి. నర్సయ్య ,ఓ. సాంబయ్య, జే. జుమ్మాలాల్, ఎం. సూరయ్య, సిహెచ్. బేబీ ,శ్రీలత, వి .మాధవి, వి.మదన్మోహన్ మరియు టీ. బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిషన్ కన్వీనర్ గా. జంగా రాఘవరెడ్డి

*ప్రభాతవార్త సుబేదారి*

:ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిషన్ కన్వీనర్ గా సౌత్ జోన్ ఖో ఖో సంఘం అధ్యక్షులుగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ నా యొక్క ఎన్నికకు సహకరించిన ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులకు తెలంగాణ ఖో ఖో సంఘం అధ్యక్ష కార్యదర్శులకు జిల్లా అసోసియేషన్ బాధ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఎంపిక తో తన బాధ్యత మరింత పెరిగిందని ఖో ఖో క్రీడా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో ప్రధాన కార్యదర్శి శ్యాం పాల్గొని జంగా రాఘవరెడ్డికి అభినందనలు తెలియజేశారు

## కాట్రపల్లి సెయింట్ మేరీ పాఠశాలను వెంటనే మూసి వేయాలి

*రాయపర్తి ప్రభాతవార్త*

. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా కనీస వసతులు, అర్హత ఉన్న బోధన సిబ్బంది లేకుండా, వ్యవసాయ భూమి లో దీగిదిశివీ నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా 1.25.ఎకరం ఇరవై ఐదు గుంటలలో రేకుల షెడ్డులల్లో పాఠశాల నడుపుతున్నారు. రేకుల షెడ్డులల్లో పాఠశాల నిర్మించి నడుపుతున్నారు. రేకులు షెడ్డులలో విద్యార్థులకు జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. కాట్రపల్లి సెయింట్ మేరీ పాఠశాల యాజమాన్యం. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ప్రైవేట్ పాఠశాలకు గుర్తింపు ఇవ్వాలంటే పక్కా బిల్డింగ్ తప్పనిసరి.కానీ సెయింట్ మేరీ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం అడుతున్నారు. కావున జిల్లా కలెక్టర్ గారు,దీనివీ గార్లు వెంటనే కాట్రపల్లి సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపు రద్దుచేసి యాజమాన్యం మీద క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో జరిపోతుల వంశీ కృష్ణ,నాగారం మణితేజ, రామంచ శ్రీను,నాగరాజు, విజయ్, రవి, రమేష్, కార్తీక్, బన్నీ , అరుణ్,రాంబాబు, రాజా రవి, చందు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## థౌజండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా పరికిపండ్ల వేణు, ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్

*ప్రభాతవార్త సుబేదారి:*

సోమవారం రోజు సాయంత్రం న్యూ శాయంపేటలోని థౌసండ్ పిల్లర్ లైన్స్ క్లబ్ లో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఏర్పాటు కావడం జరిగింది ఈ ఎన్నికల్లో 53వ డివిజన్ ఆదర్శ కాలనీ వాసి రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు థౌజండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా జరిగిన ఇన్స్టాలేషన్ కార్యక్రమంలో మల్టిపుల్ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథిగా హాజరైన 320 ఎఫ్ జిల్లా నూతన గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని 80 క్లబ్బుల నూతన సారధులంతా ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు పోటీలు పడాలని పిలుపునిచ్చారు. తిరుపతి రెడ్డి, పున్నం శ్రీను, రమేష్ మరియు పెన్షనర్స్ సంఘ కార్యవర్గ సభ్యులు, శాస్త్ర మిత్రమండలి కార్యవర్గ సభ్యులు, తెలంగాణ నేత్ర శరీర అవయవదాన అసోసియేషన్ హనుమకొండ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, ఇగ్నైటెడ్ మైండ్స్ ఫ్యామిలీ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, జన విజ్ఞాన వేదిక, పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక తదితర స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థ సభ్యులు వేణును అభినందించారు.

## పోగొట్టుకున్న లాప్టాప్ ను అప్పగించిన సుబేదారి పోలీసులు

*ప్రభాతవార్త సుబేదారి:*

మాచర్ల శ్రీనివాస్ అనే బ్యాంకు ఉద్యోగి హంటర్ రోడ్ లోని ఒక సెలూన్ షాప్ లో తన లాప్టాప్ బ్యాగు పక్కన పెట్టి కటింగ్ చేయించుకుంటూండగ ,అట్టి బ్యాగు మిస్ అయిందని సుబేదారి సిఐ రంజిత్ కుమార్ కి సమాచారం అందించగా, సిఐ సూచన మేరకు సక్ రావు హెడ్ కానిస్టేబుల్, ప్రమోద్ కానిస్టేబుల్ లు తనిఖీ చేసి, వేరే వ్యక్తి తన బ్యాగ్ అనుకొని అట్టి బ్యాగును తీసుకెళ్లాడని గుర్తించి, అట్టి వ్యక్తి సహకారంతో మిస్సయిన ల్యాప్టాప్ బ్యాగుని బ్యాంకు ఉద్యోగికి అప్పగించారు ఈ సందర్భంగా సిఐ రంజిత్ కుమార్ పోలీస్ సిబ్బందిని అభినందించారు

# బస్టాండ్ ప్రాంగణం బాగుపడేదెన్నడు ?

**చినుకు పడితే చిత్తడిగా మారుతున్న తీరు**

**ఎంపి హామీ ఇచ్చినా మోక్షం లేని సిసి పనులు**

**బురద లేకుండా**

**చేయాలంటున్న ప్రయాణీకులు**

*గూడూరు, జూలై 2, ప్రభాతవార్త*

స్వయంగా ఎంపి పరిశీలించినా, మంత్రి సూచనల మేరకు ఆయనకు ప్రతిపాదనలు సమర్పించినా గూడూరు బస్టాండ్ ప్రాంగణం మాత్రం బాగుపడే యోగానికి నోచుకోవడం లేదు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా నిరాదరణకు గురైన ఈ బస్టాండ్ ఎట్టకేలకు రెండేళ్ల క్రితం పునరుద్ధరణకు నోచుకుంది. బస్టాండ్ భవనానికి మరమ్మతులు చేపట్టడంతో పాటు ప్రయాణీకులకు అవసరమైన ఇతర సౌకర్యాలన్నీ సమకూర్చారు.



దీంతో యేడాది కాలంగా ఈ మార్గంలో వెళ్లే బస్సులన్నీ బస్టాండ్ బాట పడుతున్నాయి. నిత్య ఒక కంట్రోలర్ కూడా అందుబాటులో ఉంటూ బస్సులు క్రమం తప్పకుండా బస్టాండ్‌లోకి వచ్చే విధంగా చూస్తున్నాడు. ఇంతవరకు బాగానే ఉన్నా వర్షాకాలం వచ్చిందంటే అసలు సమస్య ఎదురవుతోంది. చినకు పడితే చిత్తడిగా మారుతోంది. గత వర్షాకాలంలోనే బురదమయంగా మారిన బస్టాండ్ తీరు గురించి 'వార్త' పత్రికలో కథనాలు ప్రచురితం కాగా దీనిపై స్పందించిన నర్సంపేట డిఎం చొరవ తీసుకొని ప్రాంగణం బురదమయం కాకుండా క్రషర్ డస్ట్ పోయించి చదును చేయించారు. దీంతో తాత్కాలిక ఉపశమనం లభించినట్లయింది. ప్రాంగణాన్ని సిసి చేయించేందుకు నిధులు మంజూరు కోసం అప్పట్లోనే ఆర్టీసి ఉన్నతాధికారులకు డిఎం నివేదించినట్లు కూడా తెలిసింది. కానీ మళ్లీ వర్షాకాలం నెత్తిమీదికొచ్చినా ఆ పనుల జాడలేదు. మామూలు వర్షాల నుండి భారీ వర్షాలు కురిస్తే ప్రాంగణం మరింత ఇబ్బందికరంగా మారే పరిస్థితి ఉంటుందని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఎంపి పరిశీలించినా...మంత్రి హామీ ఇచ్చినా....:** వర్షాకాలంలో బురదమయంగా మారుతున్న బస్టాండ్ ప్రాంగణాన్ని సిసి చేయించాలన్న డిమాండ్‌తో స్థానిక కాంగ్రెస్ నాయకులు పలువురు మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్‌ను కలిసి మాట్లాడగా ఆయన స్వయంగా గత సంవత్సరం అక్టోబర్ 18న బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. నీళ్లు నిలిచి బురదగా మారిన తీరును గమనించి ప్రయాణీకులతో కూడా మాట్లాడారు. ఆ తర్వాత ఆయన గూడూరు నుండి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్న ప్రభాకర్‌తో ఫోన్‌లో మాట్లాడి గూడూరు బస్టాండ్ ప్రాంగణం దుస్థితి గురించి వివరించి సిసి పనులు మంజూరు చేయాలని కోరారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలు సమర్పించాలని కోరారు. దీంతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆర్టీసి అధికారులను కలిసి బస్టాండ్ ప్రాంగణాన్ని సిసి చేయించే పనులకు అంచనాలు తయారు చేయించారు. సదరు అంచనా వ్యయంతో కూడిన ప్రతిపాదనలను డిసెంబర్ 6న ఎంపి బలరాంనాయక్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వారు అందజేసారు. ఇది జరగి ఆరు మాసాలు కావస్తున్నా సిసి పనులకు నిధులు మంజూరు కాలేదని తెలిసింది. వర్షాకాలం మొదలై వానలు పడుతుండడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. ప్రస్తుతం చిత్తడిగా మారుతున్న ప్రాంగణంలోకి వెళ్లి బస్సులు ఎక్కేందుకు, దిగి బయటకు వచ్చేందుకు ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ప్రాంగణం సిసి అయ్యేదెప్పుడో...తమ ఇబ్బందులు తప్పేదెప్పుడో అంటూ నిట్టూరుస్తున్నారు.



**ప్రాంగణం బురద కాకుండా చూడాలి.....:** వర్షపు నీళ్లతో చిత్తడిగా మారుతున్న బస్టాండ్ ప్రాంగణాన్ని బాగు చేసేందుకు ఆర్టీసి అధికారులు తాత్కాలిక చర్యలనైనా చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. సిసి పనులు చేయకపోవడం వల్ల వర్షాలకు ప్రాంగణం మరింత దెబ్బ తినక ముందే గత సంవత్సరం మాదిరిగా కనీసం క్రషర్ డస్ట్ పోయించైనా బాగు చేయించాలని కోరుతున్నారు. వానలు ముదరక ముందే ఆ పనేదో త్వరిత గతిన చేయించి ప్రయాణీకులు అసౌకర్యానికి గురి కాకుండా చూడాలని, ఏ చిన్న సమస్యకైనా వెంటనే స్పందించి దాని పరిష్కారం దిశగా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్న నర్సంపేట డిఎం ప్రసూనలక్ష్మి బస్టాండ్ ప్రాంగణంలో ప్రస్తుతం ఎదురవుతున్న బురద సమస్య పరిష్కారం దిశగా కూడా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పక్కాగా ఆన్‌లైన్ జీరో పర్మిట్ విధానం అమలు

**- టీజీఎండీసీ ద్వారానే ఇసుక కొనుగోలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలో ఆన్‌లైన్ జీరో పర్మిట్ సిస్టమ్‌ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇసుక, కంకర, తదితర ఖనిజ వనరులకు సంబంధించి ఆన్లైన్ జీరోపర్మిట్ సిస్టం, టీజీ ఎండిసి ద్వారా ఇసుక అనుమతులు తీసుకునే విధానంపై మైనింగ్, టీజీ ఎండిసి, ఇరిగేషన్ పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపైన ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. వివిధశాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి చిన్నతరహా ఖనిజాలైన కంకర, మట్టి, ఇసుకకోసం ఆన్లైన్ జీరో పర్మిట్ విధానం ద్వారా అనుమతులు తీసుకునే విధంగా కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆన్లైన్ జీరో పర్మిట్‌ను అధికారులు తప్పకుండ అమలు చేయాలని, ప్రభుత్వ పనులను చేపట్టిన కాంట్రాక్టర్లు ఆన్లైన్ జీరోపర్మిట్‌కు దరఖాస్తు చేసినట్లయితే వెంటనే ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఆమోదించాలన్నారు. తద్వారా జీరో ఆన్లైన్ పర్మిట్ విధానం ఏర్పరచి ఎక్కడ కూడా అక్రమ ఖనిజ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నట్లవుతుందన్నారు. వివిధ నిర్మాణాలకు ఇంజనీరింగ్ శాఖలకు ఎంతమేరకు ఇసుక అవసరం అవుతుందో వివరాలను విధిగా టీజీ ఎండిసికి సమర్పించాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇసుక విధానం, అనుమతులు ఉండాలన్నారు. వర్షాకాలం ప్రారంభం అయినందున ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రహదారుల రిపేర్‌లు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. మైనింగ్ శాఖ ఏడీ విజయ్‌కుమార్ వివిధ ఇంజనీరింగ్ విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**ఔట్‌సోర్సింగ్ కండక్టర్ ఉద్యోగాల**

## దళారుల దందాపై మొదలైన విజిలెన్స్ విచారణ

**వార్త కథనానికి స్పందన**

**విచారణ అధికారిగా ఆర్టీసీ**

**కరీంనగర్ జోన్ విజిలెన్స్ అండ్**

**ఎన్ఫోర్స్మెంట్ సిఐ రవీందర్**

*జూన్ 2, ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో.*

మంగళవారం వార్త పత్రికలో వచ్చిన "రెండు లక్షలకు ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు," "హనుమకొండ ఆర్టిసి సైకిల్ స్టాండ్ అడ్డాగా భేరసారాలు" అంటూ వార్త పత్రిక లో వచ్చిన కథనానికి స్పందించిన ఆర్టీసీ అధికారులు కరీంనగర్ జోన్ ఆర్టీసీ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ రవీందర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. హనుమకొండ బస్టాండ్ లోని సైకిల్ స్టాండ్ అడ్డాగా జిల్లాలోని నిరుద్యోగులు ఆర్టీసీ కండక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాల కొరకు వందలాది అప్లికేషన్లు సైకిల్ స్టాండ్ అడ్డాగా సైకిల్ కాంట్రాక్టర్ కి నిరుద్యోగులు తమ అప్లికేషన్లను ఇవ్వడం జరిగింది. ఈ ఔట్సోర్సింగ్ కండక్టర్ ఉద్యోగాల నియమాకాల కొరకు హనుమకొండ బస్టాండ్ అడ్డాగా అనేకమంది కాంట్రాక్టర్లు కొంతమంది ఏజెంట్లను పెట్టుకొని ఒక్కొక్క ఉద్యోగానికి రెండు లక్షల వరకు డిమాండ్ చేస్తున్నట్లు నిరుద్యోగులు



అనేకమంది ప్రభాతవార్తకు తెలియజేశారు. హన్మకొండ బస్టాండ్ లో పబ్లిక్ గా అమాయకులైన నిరుద్యోగులు ఉద్యోగాలు పర్మినెంట్ గా ఉంటాయని కాంట్రాక్టర్లు నమ్మబలకడంతో లక్షలాది రూపాయలు ఇవ్వడానికి సిద్ధపడ్డామని ప్రభాతవార్త తెలియజేశారు. ఇదే విషయమై రీజినల్ మేనేజర్ డి. విజయభాను సంప్రదించగా కేవలం తాత్కాలికంగా మూడు నుంచి ఆరు నెలల కొరకే ఈ ఉద్యోగాలని, ఆ తర్వాత తీసివేయడం జరుగుతుందని, ఇట్టి విషయంలో నిరుద్యోగులు ఎవరి మాటలను నమ్మొద్దని, మోసాలకు గురి కావద్దని, పర్మినెంట్ ఉద్యోగాలు అని నమ్మపలికే దళారుల మాట నమ్మి డబ్బులు కట్టవద్దని అటువంటిది ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే అటువంటి దళారులపై చర్యలు తీసుకుంటామని ప్రభాతవార్త ద్వారా నిరుద్యోగులకు తెలియజేశారు. విషయం ఏమిటంటే ఇంత పెద్ద బస్టాండ్లో ఆర్టీసీ అధికారుల నుండి కాంట్రాక్టర్లకు ఎటువంటి ఉత్తర్వులు లేక ముందే లక్షల రూపాయల వసూలు దందాకు పాల్పడుతున్నా నిఘా విభాగం నిద్రపోతుందా అని అనేకమంది ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేకంగా ఆర్టీసీ నిఘా విభాగం హన్మకొండ బస్టాండ్ లో పనిచేస్తుందని, నిఘా విభాగం వైఫల్యానికి కారణం వారి అండదండలు కాంట్రాక్టర్లకు ఉన్నదా అనే అనుమానం కలుగుతుంది. ఏది ఏమైనా ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్, ఆర్టీసీ అధికారులు, సెంట్రల్ విజిలెన్స్ అధికారులు, జోనల్ విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి నిరుద్యోగులు మోసపోకుండా కాంట్రాక్ట్ దళారులు, వారు ఏజెంట్ల పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై కార్మిక సంఘ నాయకులు ఇ. అశ్వద్ధామ రెడ్డి, ఈదురు వెంకన్న, వి.ఎస్.రావు లు తక్షణమే కండక్టర్ అవుట్ సోర్సింగ్ నియమాకాల ప్రక్రియ నిలిపివేయాలని, ప్రభుత్వమే కండక్టర్ ఉద్యోగాల నియమాకం చేపట్టాలని, ఆర్టీసీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలని డిమాండ్ చేశారు.